కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
డిటిపి ఆపరేటర్ కావలెను.
సెల్: 9393949345



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 309 విశాఖపట్నం, 28 సెప్టెంబరు 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## సింహాచలం దేవస్థానంలో ప్రసాద పథకానికి గ్రహణం



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం ప్రసాదం స్కీమ్ ను ముందుకు సాగనివ్వకుండా ఆదిలోనే కొందరు ఆటంకాలను ఏర్పరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈపథకం కార్యకలాపాలకు సంబంధించి ప్రతిపాదించిన సుమారు నాలుగు ఎకరాల అభివృద్ధి పనులు ముందుకు కొనసాగనీయకుండా వేసిన ప్రైవేటు వ్యాజ్యానికి కొందరు ఇంటి దొంగలు సహకరిస్తున్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. దేశవ్యాప్తంగా అతి తక్కువ దేవాలయాలకు మాత్రమే ఈ పథకం అందుబాటులోకి వచ్చింది. ఏపీలో అమరావతి, అన్నవరం, సింహాచలం ఆలయాల్లో దీనిని అమలు చేసేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. అయితే ప్రసాద పథకానికి సంబంధించి సింహాచలం దేవస్థానం టోల్గేట్ సరిహద్దు గోడ లోపల ఉన్న నాలుగు ఎకరాల స్థలంపై ప్రైవేటు వ్యక్తి వ్యాజ్యం వేయడం, ఆ విషయం దేవస్థానానికి సంబంధించిన ల్యాండ్ ప్రొటెక్షన్, లీగల్ సెల్ అధికారులకు తెలియక పోవడం అనుమానాలకు తావిస్తోంది. మరోవైపు ప్రసాద పథకానికి కేటాయించిన స్థలంలో పనులు ప్రారంభిస్తుండగా ప్రైవేట్ వ్యక్తి వ్యాజ్యం వెలుగులోకి వచ్చింది. సదరు వ్యక్తిని అధికారులు

(మిగతా 2లో)

## యూపీఏ ప్రభుత్వం గుజరాత్‌లో ఎన్నో అడ్డంకులు సృష్టించింది : ప్రధాని



గుజరాత్ పరువు తీసేందుకు కుట్ర పన్నారని అయితే 20 ఏళ్ల తర్వాత ప్రపంచం గుజరాత్ విజయాన్ని చూస్తోందంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం అహ్మదాబాద్‌లో జరుగుతోన్న వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ కీల వ్యాఖ్యలు చేశారు. యూపిఏ హయాంలో కేంద్రం నుంచి గుజరాత్‌కు ఎలాంటి సాయమూ అందలేదన్నారు. గుజరాత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు విదేశీ పెట్టుబడిదారులు భయపడేవారని మోదీ గుర్తు చేశారు. గుజరాత్‌లో తాను బాధ్యతలు తీసుకున్న సమయంలో పరిస్థితులు సరిగా లేవని, గట్టి సంకల్పంతో అన్ని ఇబ్బందులనూ అధిగమించానని చెప్పారు మోదీ. గుజరాత్‌ను చూసే మిగతా రాష్ట్రాలూ గ్లోబల్ బిజినెస్ సదస్సులు ప్రారంభించాయని గుర్తుచేశారు. 2047 నాటికి భారత్‌ను అన్ని రంగాల్లోనూ అగ్రభాగాన నిలిపేలా ప్రణాళికలు రూపొందించాలని మోదీ సూచించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మోదీ 5,200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.

వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ సదస్సులో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. గుజరాత్ నుంచి వ్యాపారులు వలస వెళతారని చెబుతున్నారు. గుజరాత్ పరువు తీసేందుకు కుట్ర పన్నారంటూ విరుచుకుపడ్డారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం నుంచి ఎలాంటి మద్దతు లభించలేదన్నారు. అభివృద్ధిలో అడ్డంకులు సృష్టించారని.. అయినప్పటికీ రాష్ట్రంలోకి పెట్టుబడులు వస్తూనే ఉన్నాయన్నారు. ఇక్కడ ఒకప్పుడు కొంచెమే అభివృద్ధి కనిపించేదని.. 20 ఏళ్ల క్రితం తాను నాటిన విత్తనం.. నేడు పెద్దదిగా మారి

(మిగతా 2లో)

## రవితేజ క్లినిక్‌లో ప్రత్యేక పరీక్షలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎంవీపీ కోలనీ ఆల్వార్‌దాస్ సర్కిల్ పక్కనగల అడ్వాన్స్‌డ్ సెంటర్ ఫర్ ఎండో క్రినాలజీ అండ్ డయాబెటిస్ (ఏసీఈ) యందు ఈనెల 29వ తేదీ ప్రపంచ హృద్రోగ దినోత్సవం సందర్భంగా ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వల్పమైన ఛార్జీలతో వివిధ రకాల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ కె.వి.రవితేజ తెలియజేశారు. హెచ్.బి. ఎ1సి, బిపి మరియు బిఎంఐ, కొలెస్ట్రాల్ స్థాయిలపై విధిగా పరీక్షలు చేయించుకోవాలని అనంతరం ఆహారం మరియు మందులపై సలహాలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా థైరాయిడ్ ఫంక్షన్ టెస్ట్‌లు టీ3, టీ4, టీఎస్‌హెచ్‌లు కేవలం రూ. 100/- కే నిర్వహిస్తారని, హెచ్‌బిఎ1సి 3 నెలల షుగర్ టెస్ట్ కేవలం రూ. 300/- మాత్రమేనని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ రవితేజ తెలిపారు.

## ఓటర్ల జాబితాలోని మార్పులు చేర్పులకు అధికారుల ప్రత్యేక దృష్టి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఓటర్ల జాబితాలోని మార్పులు చేర్పులు చేయుటకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఇంటింటి సర్వే పూర్తి చేయటం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్ కుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన చాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్ మాట్లాడుతూ శ్రీ ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు ప్రతివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశం ఏర్పాటులో భాగంగా, ఈ రోజు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతి నిధుల దృష్టికి వచ్చిన సమస్యలు తెలియజేస్తే వాటిని పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. తేది 6-1-2023 నుండి 26-9-2023 నాటికి చేర్పులు 1,43,468 తొలగింపులు 1,23,829, మార్పులు 1,02,471 జరిగాయని తెలియజేశారు. ఎన్నికల కమిషన్ వారు తేదీ 17.10.2023 న ప్రచురించవలసిన ముసాయిదా వాటర్ జాబితాను 27.10.23 మార్చబడినదని తెలిపారు.. ప్రతి వారం ఓటర్ జాబితాలో చేర్పులు, తొలగింపులు, మార్పుల సమాచారాన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేయడంతో పాటు బియల్డే యాప్ నందు నమోదు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు గుర్తించిన అర్హులైన వారికి ఓటరు జాబితాలో చేర్చుటకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. అనంతరం రాజకీయ

(మిగతా 2లో)



## చంద్రబాబు కేసులో సీజేఐ తాజా నిర్ణయం

### బెయిల్ కోసం కాదు, అసలు కేసే సరికాదన్న లూథ్రా....!

చంద్రబాబు కేసును సుప్రీంకోర్టు సీజే వద్ద లూథ్రా ప్రస్తావించటానికి ముందు ద్విసభ్య ధర్మాసనం బెంచ్ విచారణకు విముఖత వ్యక్తం చేసింది. కేసు విచారణకు రాగానే న్యాయమూర్తి భట్టి ఈ కేసు విచారణకు సుముఖత వ్యక్తం చేయలేదు. నాట్ బిఫోర్ మీ అంటూ నిరాసక్తత వ్యక్తం చేసారు. దీంతో, చంద్రబాబు తరపు న్యాయవాది హరీష్ సాల్వే ఈ కేసును వెంటనే విచారణకు స్వీకరించాలని కోరారు. కానీ, మరో న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా జోక్యం చేసుకొని తన సహచర న్యాయమూర్తి భట్టి సుముఖంగా లేకపోవటంతో ఈ కేసును మరో బెంచ్ కు బదిలీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఆ వెంటనే చంద్రబాబు న్యాయవాది సిద్దార్థ లూథ్ర నేరుగా సుప్రీం చీఫ్ జస్టిస్ కోర్టుకు వెళ్లారు. కోర్టులో ఈ రోజు లిస్టు అయినా విచారణ జరగని విషయాన్ని సీజే ముందు ప్రస్తావించారు.


**మరో బెంచ్ కు కేటాయింపు:** చంద్రబాబు 17 రోజులుగా రిమాండ్ లో ఉన్నారని వివరించారు. దీంతో, సీజేఐ ఇప్పుడు ఏం కావాలని కోరుతున్నారని లూథ్రాను ప్రశ్నించారు. వెంటనే ఈ కేసును విచారించేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్ధించారు. ఎఫ్ఐఆర్ లో పేరు లేకపోయినా అరెస్ట్ చేసారని..17 ఏ గురించి మరోసారి ప్రస్తావించారు. బెయిల్ కోరుకోవటం లేదని స్పష్టం చేసారు. కేసు..అరెస్ట్ తీరు పైన తన అభ్యంతరాలను కోర్టు ముందు ఉంచారు. ఈ సమయంలోనే సీఐడీ తరపు న్యాయవాది తన వాదనలు వినిపించారు. స్వల్ప వాదనల తరువాత సీజేఐ ఈ కేసును మరో బెంచ్ కు బదిలీ



చేస్తానని స్పష్టం చేసారు. అదే సమయంలో అక్టోబర్ 3న విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. రేపటి నుంచి సుప్రీంకోర్టుకు సెలవులు కావటంతో అక్టోబర్ 3న తిరిగి కోర్టు ప్రారంభం కానుంది. అదే రోజున చంద్రబాబు కేసును విచారణకు స్వీకరించనున్నారు.

**అక్టోబర్ 3న విచారణ:** సుప్రీంలో చంద్రబాబు దాఖలు చేసిన పిటీషన్ లో స్కిల్ లో దాఖలైన ఎఫ్ఐఆర్ పైన స్టే ఇవ్వాలని కోరారు. అదే విధంగా ఏసీబీ కోర్టు విధించిన జ్యుడిషియల్ రిమాండ్ ను సస్పెండ్ చేయాలని అభ్యర్ధించారు. ఏదైతే ప్రస్తుత విచారణ ప్రాసీజర్ జరుగుతుందో అది పూర్తిగా నిలిపివేయాలని కోరారు. రాజకీయ దురుద్దేశాలతోనే కేసు నమోదు చేశారని, రిమాండ్ రిపోర్టులో ఎటువంటి ఆధారాలు చూపించకుండా అక్రమంగా అరెస్టు చేశారని చంద్రబాబు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. 2018లో సవరించిన అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17(ఏ) ప్రకారం కేసు నమోదుకు గవర్నర్ అనుమతి తీసుకోలేదని పిటీషన్ లో వివరించారు. ఇక, ఇప్పుడు సీజేఐ నిర్ణయంతో అక్టోబర్ 3న సుప్రీం కోర్టులో చంద్రబాబు కేసు విచారణ జరగనుంది.

## ఏయూలో ఆడియో ల్యాబ్, వీడియో ఎడిటింగ్ స్టూడియో, కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆడియో, మ్యూజిక్ సంబంధిత కోర్సులను అందిస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయం తన ప్రత్యేకతను నిలుపుకుంటోందని ప్రముఖ సంగీత దర్శకుడు, సౌండ్ ఇంజనీర్, గాయకుడు సన్నీ ఎం.ఆర్ అన్నారు. బుధవారం ఉదయం ఏయూ లోని సెయింట్ లూక్స్ ఆడియో ఇంజనీరింగ్ మ్యూజిక్ ప్రొడక్షన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆడియో లాబ్, వీడియో ఎడిటింగ్ స్టూడియో, కంప్యూటర్ ల్యాబ్ లను ఏయూ రెక్టర్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్ తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం సన్నీ మాట్లాడుతూ నేడు సంగీతానికి సంబంధించిన అనుబంధ రంగాలు ఎంతగానో అభివృద్ధి. సాధిస్తున్నాయని, ఈ రంగంలో రాణించాలని భావించే యువతకు ఆంధ్ర విశ్వవిద్యాలయం- సెయింట్ లూక్ సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అధునాతన రికార్డింగ్ స్టూడియో, ల్యాబ్ వారు అందించే శిక్షణ ఎంతో ఉపయోగంగా నిలుస్తుందని అన్నారు. నేడు మీడియా రంగం ఎంతగానో అభివృద్ధి చెందిందని యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతమవుతున్నాయని చెప్పారు..

ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో పేర్కొన్న విధంగా విద్యార్థుల ఆసక్తులకు అనుగుణంగా

(మిగతా 2లో)

## పక్కదారి పడుతున్న పంచాయతీ నిధులు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ నిధులను రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా పక్కదారి మళ్లించడాన్ని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ మొదటినుండి నిలదీస్తోంది, పోరాడుతోంది.

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఈ అంశాన్ని మొదటిగా 26 జులై 2023 న కేంద్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి వర్యులు గిరిరాజ్ సింగ్‌కి మరియు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి నివేదించడం జరిగింది.

ఇదే అంశంపై పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపు మేరకు 10 ఆగష్టు 2023 న రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీ సర్పంచు ల రాజ్యాంగపు హక్కుల కోసం, రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి మళ్లించిన 13,369 గ్రామ పంచాయితీల 14 మరియు 15 ఆర్థిక సంఘాలు ప్రతిపాదించిన 2019 - 20 సంవత్సరానికి రూ.2,118 కోట్లు. 2020-21 సంవత్సరానికి రూ.1,837 కోట్లు. 2021 - 22 సంవత్సరానికి రూ.1,917 కోట్లు. మరియు 2022- 23 సంవత్సరానికి రూ.2010 కోట్లు.

నిధులను పంచాయితీలకు జమచేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేయడం జరిగింది. ఒంగోలులో స్వయానా దగ్గుబాటి పురందేశ్వరి ధర్నాలో పాల్గొని జిల్లా కలెక్టర్ వారికి వినతి పత్రం సమర్పించారు .

ఆంధ్ర ప్రదేశ్ లో గ్రామ పంచాయితీల నిధులను రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం పక్కదోవ పట్టించిన విధానాన్ని రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గబాటి పురందేశ్వరి కేంద్ర పంచాయితీ రాజ్ శాఖ మరియు ఆర్థిక శాఖా మంత్రులకు లేఖ పూర్వకంగా తెలియజేసిన అనంతరం స్పందించిన కేంద్ర పంచాయితీ రాజ్ శాఖా మంత్రి వర్యుల ఆదేశం మేరకు కేంద్ర పంచాయితీ రాజ్ శాఖ డిప్యూటీ సెక్రెటరీ విజయ్ కుమార్ క్షేత్రస్థాయిలో

(మిగతా 2లో)














## నక్కపల్లి లో బాబు తో నేను కార్యక్రమం .. తెదేపా వెంకటేష్



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లో బాబుతో నేను అనే కార్యక్రమం నక్కపల్లి లో ప్రతి ఇంటికి వెళ్లి చేశారు ఏ తప్పు లేకుండా 74 సంవత్సరాల వయసులో చంద్రబాబుని ఇబ్బంది పెట్టాలని ఆలోచనతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్యాయంగా అరెస్ట్ చేసిందని ప్రతి ఒక్కరికి చెప్పడం జరిగింది ప్రజల్లో కూడా బాబుని అన్యాయంగా అరెస్ట్ చేశారని ఈ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసిన చంద్రబాబు ని అరెస్ట్ చేయడం అన్యాయమని ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారు ఆయన త్వరగా రావాలని చాలా ఇళ్లల్లో వినాయకుడు మండపాల్లో ప్రార్థనలు చేయడం జరిగింది ఆయన త్వరలోనే బయటకు వస్తారని ప్రజలు అకాంక్షిస్తున్నారు . కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన బాబుతో నేను అనే కరపత్రాన్ని ప్రతి ఇంటికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నక్కపల్లి టిడిపి టౌన్ ప్రెసిడెంట్ అడ్డూరు లోవరాజు పెద్దిరెడ్డి రమేష్ మీసాల ఉమామహేశ్వరరావు అల్లాడతాతారావు కొప్పిశెట్టి వీరబాబు అల్లాడ సన్యాసిరావు మొండి నానాజీ అడ్డూరి శ్రీనివాసరావు పచ్చిపులుసు నాగేశ్వరరావు అల్లాడ రాము కోనూరు శ్రీనివాసరావు నడిగట్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

## రక్త నిధి కేంద్రాలతో సమీక్ష సమావేశము



**విజయనగరం:** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, విజయనగరం వారి ఛాంబర్ లో జిల్లాలో ఉన్న 8 రక్త నిధి కేంద్రాలతో సమేక్ష సమావేశము ఏర్పాటు చేసియున్నారు. దీనిలో డా. భాస్కరరావు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, విజయనగరం వారు పాల్గొని ఆయుష్మాన్ భావ కార్యక్రమములో భాగముగా జిల్లాలో ఉన్న రక్త నిధి కేంద్రాలు తప్పనిసరిగా స్వచ్ఛంధ రక్త దాన సిభిరము తేది: 02.10.2023 వరకు విరివిగా ఏర్పాటు చేయాలని తేది: 29.09.2023న సామాజిక ఆరోగ్య కేంద్రాలలో (చీపురుపల్లి, బొబ్బిలి, బాడంగి, భోగాపురము, గజపతినగరం) ప్రభుత్వ రక్త నిధి కేంద్రము ఆద్వర్యములో రక్త దాన శిభిరములు వైద్య ఆరోగ్య శాఖ నిర్వహిస్తుందని, ప్రజలలో రక్త దానము పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు.

## కాకినాడకు స్మార్ట్ సిటీ అవార్డు




**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ బ్రిలియంట్ కన్వెన్షన్ సెంటర్లో బుధవారం జరిగిన ఇండియా స్మార్ట్ సిటీస్ అవార్డు కంటెస్ట్ (ఐఎస్ఏసీ)-2022 విజేతలకు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ చేతులమీదుగా కాకినాడ జిల్లా కలెక్టర్, కాకినాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా. కృతికా శుక్లా.. కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, మునిసిపల్ వైద్య అధికారి డా. పృథ్వీచరణ్తో కలిసి అవార్డు అందుకున్నారు. స్మార్ట్ సిటీల పోటీల్లో పారిశుద్ధ్యం కేటగిరీలో ఘన వ్యర్థాల నిర్వహణ విభాగంలో దేశంలోనే రెండోస్థానంలో కాకినాడ స్మార్ట్ సిటీ నిలవడంతో ఈ అవార్డు లభించింది. ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు ఇండోర్లో ఇండియా స్మార్ట్ సిటీ కాంక్లేవ్-2023 జరుగుతోంది. రెండో రోజు బుధవారం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. ప్రజల జీవన నాణ్యతను పెంచే లక్ష్యంతో స్మార్ట్ సిటీల్లో చేపడుతున్న వినూత్న, సుస్థిర, సమ్మిళిత, సురక్షిత ఆరోగ్య కార్యక్రమాలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డులు అందజేస్తోందని.. పారిశుద్ధ్యం-ఘన వ్యర్థాల నిర్వహణలో కాకినాడ స్మార్ట్ సిటీకి అవార్డు లభించినందుకు చాలా ఆనందంగా ఉందని కలెక్టర్ కృతికా శుక్లా ఈ సందర్భంగా పేర్కొన్నారు. అవార్డు రావడంలో కీలకపాత్ర పోషించిన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, స్మార్ట్ సిటీ అధికారులకు, సిబ్బందికి, పారిశుద్ధ్య సిబ్బందికి ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి స్వచ్ఛాంధ్ర ఉద్యమ స్ఫూర్తితో కాకినాడను స్వచ్ఛతలో ముందు నిలిపేందుకు కృషిచేస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా వెల్లడించారు. కార్యక్రమంలో కాకినాడ నగరపాలక సంస్థ ఈఈ మాధవి పాల్గొన్నారు.

## షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ సభ్యులుగా కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నియామకం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పాడేరు శాసనసభ్యులు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గారు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ఇటీవలే అసెంబ్లీ అసోరెన్సిస్ కమిటీ సభ్యులు గానూ, ప్రజా పద్దుల కమిటీ, సీసీఎల్ సభ్యులు గానూ, గతంలో వైయస్సార్ ఉద్యానవన యూనివర్సిటీ పాలకమండల సభ్యులుగానూ నియమితులైన భాగ్యలక్ష్మి గారికి షెడ్యూల్ ట్రైబ్స్ వెల్ఫేర్ కమిటీ సభ్యులుగా తాజాగా పునర్నియ మితులయ్యారు. రెండోసారి ఈ కమిటీలో తనకు అవకాశం కల్పించి నందుకు గాను ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

**గిరిజన యువతకు ఉపాధి :** గిరిజన యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ట్రైబ్స్ వెల్ఫేర్ కమిటీ తొలి సమావేశం చర్చించిందని ఆ కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి గారు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ షెడ్యూల్ తెగల సంక్షేమ కమిట ప్రైమరీ సమావేశం బుధవారం అమరావతి సెక్రెటరీలో జరిగింది. కమిటీ అధ్యక్షులు తెల్లం బాలరాజు అధ్యక్షతన జరిగిన ఈ తొలి సమావేశంలో సభ్యులు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి , రెడ్డి శాంతి చెట్టి పాల్గుణ ఎమ్మెల్సీ రఘురాజు , రాపాక వరప్రసాద్ తలారి వెంకటరమణ గారు పాల్గొన్నారు. గిరిజనలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఈ తొలి సమావేశంలో చర్చకు వచ్చాయి. విద్యను అభ్యసించిన ఉద్యోగాలు రాక గిరిజన యువత ఎంతోమంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్న విషయం పై ఈ కమిటీ విస్తృతంగా చర్చించడం జరిగిందని భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రత్యేకంగా గిరిజన యువతకు ఉపాధి కల్పించి విధంగా నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, వారికి ఉపాధి కల్పించే అంశంపై ప్రత్యేకంగా చర్చించినట్లుగా ఆమె తెలిపారు. గతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అండమాన్ ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలపై అధ్యయనం చేసేందుకు కూడా గత ఏడాది అక్కడికి వెళ్లినట్లుగా చెప్పారు. ఇవన్నీ పరిశీలించిన అనంతరం ఈ తొలి సమావేశంలో గిరిజన సమస్యల పరిష్కారానికి ఏం చేస్తే బాగుంటుందని విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే అంశాలపై చర్చించినట్లు తెలిపారు. గిరిజన సమస్య పరిష్కారంలో ఈ కమిటీ చాలా చురుకుగా పనిచేస్తుందని చెప్పారు. గిరిజనులు ఆర్థిక , సామాజిక, రాజకీయ తదితర అంశాల్లో ఎదిగే విధంగా ఈ కమిటీ ప్రభుత్వానికి సూచనలు చేస్తుందన్నారు. గిరిజన యువతకు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఈరోజు సమావేశం జరిగినట్లు ఆమె పేర్కొన్నారు.

## అత్యంత పారదర్శకంగా అంగన్వాడి పోస్ట్ ల ఇంటర్వ్యూలు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పాడేరు విశాఖ సమాచారామ్ సెప్టెంబర్ 27:- అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్ల పోస్టులకు బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరుగుచున్న మౌఖిక పరీక్షలు అత్యంత పారదర్శకంగా జరుగుతున్నాయి. పాడేరు ఐటిడిఎ పరిధిలోని పది మండలాలలో ఖాళీగా ఉన్న 30 అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్ల పోస్టులకు 106 దరఖాస్తులు రాగా అనివార్య కారణములతో ఏడు దరఖాస్తులు తిరష్కరణకు గురయ్యాయి.

కాగా 99 దరఖాస్తులు పరిశీలించి పూర్తి స్థాయిలో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ తెలిపారు. ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా, ఎటువంటి సిఫార్సులకు తావు లేకుండా, అత్యంత పారదర్శకంగా ప్రతిభకే ప్రాధాన్యతనిస్తూ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని పిఒ వివరించారు. రాత్రి ఏ సమయానికైనా పోస్టుల భర్తీని పూర్తి చేసి అపాయింట్మెంట్ ఉత్తర్వులు జారీ చేస్తామని పిఒ స్పష్టం చేసారు.

ఈ ఇంటర్వ్యూ నిర్వహణలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. సి. జమాల్ బాషా, ఐసిడిఎస్. సిడిపిఒ ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

**గురువారం 28-09-2023**
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
భాద్రపద మాసం

**తిథి : శు. చతుర్దశి సా. 06.23**
**నక్షత్రం : పూర్వాభాద్ర రా. 02.43**
**వర్జ్యం : ఉ. 10.19 ల 11.49**



ప్రధానికి ఛాయ్ ఇచ్చిన రోబో

## జిల్లాలో పర్యాటకా భివృద్ధికి చర్యలు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని జిల్లా పర్యాటక అధికారి అశోక్ తెలిపారు. బుధవారం ప్రపంచ పర్యాటక దినం సందర్భంగా పట్టణంలోని హెటల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో స్వదేశ్ దర్శన్ పథకం "ఆంధ్రప్రదేశ్లోని బౌద్ధ సర్క్యూట్ల అభివృద్ధి" కింద అనకాపల్లి జిల్లా బొజ్జన్నకొండ, శంకరం వద్ద అభివృద్ధి పనులను చేపట్టేందుకు భారత ప్రభుత్వం, పర్యాటక మంత్రిత్వ శాఖ సవరించిన ప్రాజెక్ట్ వ్యయం రూ.732.49 లక్షలు మంజూరు చేసిందని వెల్లడించారు. కొండకర్ల ఆవ, బొజ్జన్న కొండ, ఏటికొప్పాక బొమ్మలు, ఉప్మాక వెంకటేశ్వర ఆలయం, పంచదార్ల అనకాపల్లి నూకాలమ్మ, మాడుగుల మోదకొండమ్మ చోడవరం ఆలయాలు, సముద్రతీర బీచ్ లు మొదలైన ఆధ్యాత్మిక, ఆహ్లాదకరమైన ప్రదేశాలు ఉన్నాయని చెప్పారు. పర్యాటక మూలంగా ఆయా ప్రాంతాలలో అభివృద్ధి, ఉపాధి రంగాలు పెంపొందుతాయి అన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి ఈవెంట్లు మరియు పండుగలను నిర్వహించడం, టూరిజం పాలసీ 2020-25ని పునర్నిర్మించడం, పెట్టుబడి అవకాశాలపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో టూరిజం ప్రగతికి ఏపీ టూరిజం ట్రేడ్ ఫెసిలిటేషన్ పోర్టల్ 2020ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బృందావన్ గ్రాండ్ ఇన్ హెటల్ మేనేజింగ్ డైరెక్టర్ బి సమంత్, డిస్ట్రిక్ట్ టూరిజం ఆఫీసర్ అశోక్, హెటల్ స్టాఫ్ పాల్గొన్నారు

# (మొదటి పేజీ తరువాయిలు)

### సింహాచలం దేవస్థానంలో ప్రసాద పథకానికి గ్రహణం

ప్రశ్నించగా ఈ వ్యాజ్యంతో తనకి ఏమీ సంబంధం లేదని తెలియజేయడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ఈక్రమంలో సింహాచలం దేవస్థానానికి లభించిన ప్రసాద పథకం. నీరుగారిపోయే ప్రమాదం దాపురించింది. సింహాచలం దేవస్థానంలో ఆలయ ఆస్తులను కాపాడాల్సిన కీలకమైనటువంటి శాఖలు అజ్ఞాత ప్రైవేట్ వ్యక్తులకు కొమ్ముకాస్తున్నారా లేక దీనిలో ఎవరిదైనా ప్రజా ప్రతినిధుల హస్తం ఉందా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. సంబంధిత అంశంపై లాండ్ ప్రొటెక్షన్, లీగల్ సెల్ అధికారులు కొమ్ముకాస్తున్నట్లుగా మరోవైపు బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రసాద పథకానికి కేటాయించిన స్థలంపై కోర్టులో వివాదం నడుస్తోంది. నూతన టోల్ గేట్ వద్ద దేవస్థానం గోడ లోపల ఉన్నటువంటి స్థలంపై ప్రైవేట్ వ్యక్తి కోర్టులో దావా వేసారు. రిట్ పిటిషన్ నంబర్ 13368/2023. కోర్టులో ఫైల్ చేసినది ఈ ఏడాది మే 10, కేసు రిజిస్ట్రేషన్ తేది ఈ ఏడాది. మే 12 గా రికార్డుల్లో ఉంది. దావా వేసినది కేశిబోయిన అప్పల రాజు (70), అడవివరం గ్రామం (డోరు నంబర్ లేదు) సదరు వ్యక్తి సంతకం వకాలత్ మీద గాని పిటిషన్ మీద గాని ఎక్కడా లేదు. అడ్వకేట్ వి సాయి కుమార్ గా రికార్డుల్లో చూపిస్తుంది. ఈ ఏడాది మే 12 కోర్టు వారి ప్రొసీడింగ్స్ ప్రకారం ఆరవ ప్రతివాది దేవస్థానం వారి తరుపున జగదీష్ కుమార్ బచ్చు స్టాండింగ్ కౌన్సిల్ నోటీస్ తీసుకుని కౌంటర్ దాఖలు చేయడం కోసం సమయం కోరగా కోర్టు వారు ఈ ఏడాది జూన్ 28 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని వాయిదా వేయడం జరిగింది. అప్పటి వరకు స్టేటస్ కో ఇచ్చారు. ఈ ఏడాది జూలై 10న కేసు లిస్ట్ అయ్యి కోర్టు వారి ముందుకు రాగా కోర్టు వారి ప్రొసీడింగ్స్ ప్రకారం స్టాండింగ్ కౌన్సిల్ వారి అభ్యర్థన మేరకు ఈ ఏడాది ఆగస్టు 7 నాటికి వాయిదా వేశారు. మళ్లీ అప్పటి వరకు నాలుగు వారాలు పాటు ముందు ఇచ్చిన స్టేటస్ కో పొడిగించారు. పిటిషనర్కు తెలియకుండా కోర్టులో కేసు నమోదు కావడం విశేషం. పట్టా నంబర్ 159, సర్వే నంబర్ 54/08, 54/09, 54/10 - ఎకరా 02.30 సెంట్స్ అడవివరం పేరుతో రికార్డుల్లో ఉన్నాయి. కేసులో ఉన్న భూమిలోకి ప్రవేశించకుండా కోర్టు వారి మధ్యంతర ఉత్తర్వు వెలువడింది.

### యూపీఏ ప్రభుత్వం గుజరాత్లో ఎన్నో అడ్డంకులు సృష్టించింది : ప్రధాని

మర్రి చెట్టుగా విస్తరించిందన్నారు. వైబ్రెంట్ గుజరాత్ కేవలం బ్రాండింగ్ ఈవెంట్ కాదని.. ఇది ఒక కుటుంబ ఈవెంట్ అని పేర్కొన్నారు.

వైబ్రెంట్ గుజరాత్కు మొదట్లో చాలా తక్కువ మంది వచ్చేవారని అన్నారు. అయితే ఇవాళ పెద్ద సంఖ్యలో ప్రతినిధులు వస్తున్నారని వివరించారు. వైబ్రంట్ గుజరాత్ బైమ్ ఈవెంట్గా కాకుండా ఒక సంస్థగా మారిందని మోదీ పేర్కొన్నారు. కాలం మారింది, కానీ ఒక్కటి మాత్రం మారలేదు. ప్రతిసారీ వైబ్రంట్ గుజరాత్ విజయాలను సొంతంచేసుకుని.. ప్రపంచానికి చిహ్నంగా మారిందంటూ ఉదహరించారు.

గత రెండు దశాబ్దాల్లో వివిధ రంగాల్లో కొత్త పుంతలు తొక్కామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆటోమొబైల్, ఆగ్రో ఫుడ్, నిర్మాణ రంగాల్లో గుజరాత్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది. భారత్ నుంచి వజ్రాల ఎగుమతుల్లో గుజరాత్ వాటా 80 శాతం ఉందంటూ గుర్తుచేశారు.

**ప్రపంచంలోని మూడు అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా భారత్**

వైబ్రంట్ గుజరాత్ను ప్రారంభించామని, తద్వారా గుజరాత్ దేశానికి గ్రోత్ ఇంజన్గా మారుతుందన్నారు ప్రధాని మోడీ.. 2014లో దేశానికి సేవ చేసే అవకాశం వచ్చినప్పుడు, భారతదేశాన్ని ప్రపంచ వృద్ధి ఇంజిన్గా మార్చడమే లక్ష్యంగా బాధ్యతలు చేపట్టానని పేర్కొన్నారు. నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉందన్నారు. భారతదేశం ప్రపంచ ఆర్థిక శక్తిగా మారబోతోంది. మరికొన్నాళ్లలో ప్రపంచంలోని మూడు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటి అవుతుందని.. మోదీ పేర్కొన్నారు. దారుణమైన పరిస్థితుల నుంచి గుజరాత్ ఎక్కడికో ఎదిగిందని.. జీవితంలో ఇంతకంటే గొప్ప సంతృప్తి ఏముంటుందంటూ మోదీ పేర్కొన్నారు.

### ఓటర్ల జాబితాలోని మార్పులు చేర్పులు చేయుటకు అధికారులు ప్రత్యేక దృష్టి

పార్టీల ప్రతినిధులకు తలెత్తిన సందేహాలను జిల్లా రెవెన్యూ అధికారి కే మోహన్ రావు నివృత్తి చేసారు.

ఈ సమావేశంలో కృష్ణకాంత్ (వైఎస్సార్ సీపీ), ఎస్ సుధాకర్ ( కాంగ్రెస్) కెఎం రాజు,ఏ దాలి రాజు (ఆమ్ ఆద్మీ) కే గోపాల్ రెడ్డి( టిడిపి), ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ పాల్ కిరణ్,మూర్తి పాల్గొన్నారు.

### ఆడియో ల్యాబ్, వీడియో ఎడిటింగ్ స్టూడియో, కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

ప్రోత్సహిస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయం పనిచేస్తుందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కోరుకున్న విధంగా ప్రతి విద్యార్థికి పూర్తి స్వేచ్ఛను అందిస్తూ తనకు నచ్చిన రంగంలో ఉన్నతంగా రాణించి, నిష్ణాతుడిగా తయారు కావడానికి, విద్యార్థి సమగ్ర వికాసానికి ఉపయుక్తంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం పనిచేస్తుందని చెప్పారు. దీనిలో భాగంగా వీడియో ఎడిటింగ్, సౌండ్ ఇంజనీరింగ్ కి సంబంధించిన కోర్సులను అందిస్తున్నామని అన్నారు. ఆధునిక లేబరేటరీ, స్టూడియో వంటి వసతులను ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ అందిస్తూ ఈ రంగంలో వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దడం జరుగుతోందని చెప్పారు.

ఏయూ రెక్టర్ ఆచార్య కె. సమర మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్, ఆడియో లేబరేటరీ, వీడియో ఎడిటింగ్ స్టూడియోలు పూర్తిస్థాయిలో ప్రత్యక్ష శిక్షణను అందించడానికి ఉపకరిస్తాయని. అన్నారు.

సంగీత దర్శకులు ఏయూ సెయింట్ లూక్స్ ఆడియో ఇంజనీరింగ్, మ్యూజిక్ ప్రొడక్షన్ కేంద్రం నిర్వాహకులు ఆశీర్వాద్ లూక్ మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం అందించిన సహకారంతో నేడు ప్రపంచస్థాయి.

రికార్డింగ్, ఎడిటింగ్ స్టూడియో సదుపాయాలను ఇక్కడ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఇటువంటి వసతులు కల్పించడం ఎంతో గర్వకారణమని చెప్పారు.. కార్యక్రమంలో అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్రవేశాల సంచాలకులు ఆచార్య డిని నాయుడు, ఆచార్య టి శోభ శ్రీ ఏయూ సంగీత విభాగాధిపతి ఆచార్య ఏ. అనురాధ, సరస్వతి విద్యార్థి పలువురు ఆచార్యులు ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయం తరపున సంగీత దర్శకుడు, సౌండ్ ఇంజనీర్, గాయకుడు సన్నీ ఎం.ఆర్ ని సత్కరించారు.

### పక్కదారి పడుతున్న పంచాయతీ నిధులు

వాస్తవాలను నివేదిక రూపంలో ఇవ్వమని ఆదేశించగా నిన్న 26 09 - 2023 న వారు విజయవాడకు రాగా పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి పురందేశ్వరి వారిని కలిసి వాస్తవాలను తెలియజేసిన సంగతి విదితమే.

వార్డు సచివాలయ వ్యవస్థ రాజ్యాంగ విరుద్ధమని, సర్పంచులు ప్రజల ద్వారా ఎన్నికైన ప్రజా ప్రతినిధుల అనుమతి లేకుండా వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడం స్థానిక సంస్థల పాలనను దెబ్బతీయడమేనని, ఇది 74 వ రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడవటమే అని "కాగ్" తమ 2021 2022 సంవత్సర నివేదికలో తీవ్రంగా ఆక్షేపించింది.

ఇప్పటికే రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి పురందేశ్వరి డిమాండ్ చేసిన విధంగా - ఇప్పటికైనా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం సిఫార్స్ చేసిన నిధులను గ్రామా పంచాయితీ ఖాతాలకు జమ చేయాలి..

ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న పంచాయితీ నిధులను గ్రామ పంచాయితీలకు ప్రభుత్వం పడ్డ బకాయిలుగా భావించి వెంటనే చెల్లించాలి..

రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులను పంచాయితీలకు వెంటనే చెల్లించాలి సర్పంచులు అప్పులు చేసి పంచాయితీల అభివృద్ధికి చేసిన వ్యయం వెంటనే విడుదల చేయాలి.

ఇప్పటివరకు పంచాయితీలకోసం ఖర్చు చేసిన కాంట్రాక్టర్ల బకాయిలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి.

### మేనకాగాంధీ సంచలన ఆరోపణలపై స్పందించిన ఇస్కాన్

బీజేపీ ఎంపీ, జంతు హక్కుల ఉద్యమకారిణి మేనకాగాంధీ ఇస్కాన్ (ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షస్ నెస్) నిర్వాహకులపై తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.

ఇస్కాన్ కు చెందని గోశాలల్లో పాలివ్వని ఆవులను కబేళాలకు విక్రయిస్తున్నారని మేనకాగాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను అనంతపూర్ గోశాలను సందర్శించిన సందర్భంగా ఈ విషయాన్ని గుర్తించానని వెల్లడించారు. ప్రభుత్వం నుంచి భారీగా ప్రయోజనాలు పొందుతున్న ఇస్కాన్ దేశంలోనే అతిపెద్ద మోసపూరిత సంస్థ అని ఆమె మండిపడ్డారు. ఇన్ని గోవులను కబేళాలకు తరలించిన ఇస్కాన్... ఇతరులకు ఆదర్శంగా ఎలా నిలుస్తుందని ప్రశ్నించారు.

అయితే, మేనకాగాంధీ ఆరోపణలను ఇస్కాన్ వర్గాలు ఖండించాయి. మేనకగాంధీ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని, ఆమె తప్పుడు ఆరోపణలు చేశారని ఇస్కాన్ జాతీయ అధికార ప్రతినిధి యుధిష్టర్ గోవింద దాస్ స్పష్టం చేశారు. అనంతపూర్ గోశాలను సందర్శించినట్టు మేనకాగాంధీ చెబుతున్నారని, కానీ, ఆమె అక్కడికి వచ్చినట్టు గోశాల సిబ్బంది ఎవరూ ధ్రువీకరించలేదని గోవింద దాస్ వివరించారు.

తమ గోశాలల్లో ఆవులు, ఎద్దులను వాటి జీవితాంతం పోషిస్తున్నట్టు స్పష్టం చేశారు. భారత్ లోనే కాదు, ఇతర దేశాల్లో తాము గో సంరక్షణ చేపడుతున్నట్టు తెలిపారు. అంతేకాదు, పాలు ఇవ్వని ఆవులు, ఎద్దుల పోషణకు సంబంధించిన దృశ్యాలతో కూడిన వీడియోను కూడా ఇస్కాన్ పంచుకుంది.

# వి-శాఖ సమాచారమ్

గురువారం 28-09-2023


## ప్రజల సొమ్ముపై పెత్తనాలు

అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజాధనానికి ధర్మకర్తలుగా వ్యవహరించవలసిన నాయకులు వాటిని తమ ఇష్టానుసారం ఖర్చు చేస్తూ వృధా చేయడం ఎంతో బాధాకరం. రెండు దశాబ్దాల క్రితం ముఖ్యమంత్రులు, మంత్రులు ప్రజాధనాన్ని వివిధ ప్రాజెక్టులపై వెచ్చించాలంటే సమిష్టిగా కూర్చొని చర్చించి ప్రజాధనం వృధా కావడం లేదని నిర్ధారించుకొని తరువాత మాత్రమే వెచ్చించేవారు. ఇటువంటి బాధ్యతాయుతమైన ఖర్చును ప్రతిపక్షాలు కూడా సమర్థించేవి.

రానురాను రాజకీయాల్లో సంభవించిన పెను మార్పుల కారణంగా వ్యక్తులు సొంతంగా రాజకీయ పార్టీలను నిర్మించడం, ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చేసరికి తమకు మించినవారు లేరని భావించడం, తన బుర్రకు ఏది తోస్తే అదే సరైనదనే అహంభావ పూరిత నిర్ణయాలు తీసుకోవడం, ఎవరైనా విమర్శించినా, వ్యాఖ్యానించిన వారిపై మరో రకంగా కక్ష తీర్చుకోవడం పరిపాటిగా మారింది. మనదేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే ఖర్చులను, చేపట్టే పథకాలను కాగ్ అనే ఒక సంస్థ పరిశీలిస్తుంది. సదరు పథకంలోని ఉద్దేశ్యాలలోని లొసుగులు, అవసరమా ? కాదా ? అనే చర్చ, ఆయా పథకాలపై ప్రభుత్వాలు చేసిన ఖర్చులు, జరిపిన చెల్లింపులు వగైరాలను నిశితంగా పరిశీలించి నిష్కర్షగా తన నివేదికను వెల్లడిస్తుంది. ఆయా పదవులలో ఉన్న వారిలో నిజాయితీ, మర్యాద, సిగ్గు, భయం, ప్రజల పట్ల జవాబుదారీతనం ఉంటే కనుక వారు కాగ్ చెప్పిన అంశాలలోని లోటుపాట్లను చర్చించి తమ తప్పిదాలను సవరించుకుంటారు. ప్రజాధనాన్ని వృధా చేయకూడదు అనే సంస్కారాన్ని ప్రదర్శిస్తారు.

భారీ మెజార్టీతో గెలిచిన కొందరు వ్యక్తులు తమను తాము సర్వాధికారులుగా, సర్వోన్నత్తులుగా భావించుకుంటూ దుర్యోధనుడి ప్రవర్తనను తమకు ఆపాదించుకొని భూర్త లక్షణాలతో విస్పృంఖలంగా ప్రవరిస్తున్నారు. 2014వ సంవత్సరంలో తెలుగు రాష్ట్రాల విభజన అనంతరం జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ డబ్బు లేదని బీద అరుపులు అరుస్తూనే అనేక రకాలుగా ధనాన్ని దుర్వినియోగం చేసినట్లు కాగ్ తన నివేదికలో పేర్కొంది. దబ్బులు లేని బీదరాష్ట్రం యొక్క ముఖ్యమంత్రి అడుగు తీసి అడుగు వేయాలంటే హెలీకాప్టర్లు, ప్రైవేట్ విమానాలు వినియోగించేవారు. రాష్ట్రం చిన్నదైనప్పటికీ బడ్జెట్‌ను భారీగా పెంచి దురాశతో ఒకటేసారి రాష్ట్రాన్ని అందలం ఎక్కించాలనే పథకాలు వేశారు. హైదరాబాద్‌లో కేవలం 75 ఎకరాల స్థలంలో ఉన్న రాజధాని కార్యాలయం నుండి విడివడిన ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌కు, శాసనసభ మరియు మండలి భవనాలకు కోట్లాది రూపాయలు వ్యయం చేసి తాత్కాలిక భవనాలు మాత్రమే నిర్మించారు. ఈ భవనాలు కూడా ప్రజలు చేరుకోలేనంత దూరంలో రవాణా సౌకర్యం లేని మారుమూల ప్రాంతంలో నిర్మించారు. సామాన్యుడు రాజధానికి చేరాలంటే కనీసం 3వేల రూపాయలు ఆటోకు గాని, ట్యాక్సీకి గాని వెచ్చించాల్సి వస్తోంది. హైకోర్టును కూడా అలాగే అందుబాటులోలేనంత దూరంలో నిర్మించారు. రాజధానిని కలల రాజధానిగా పరివేష్టించి ఏకంగా 30వేల ఎకరాలలో ఆధునిక నగర నిర్మాణానికి పూనుకున్నారు. ఇది ఒక్కసారిగా సాధ్యమయ్యే కార్యక్రమం కాదు. ఛత్తీస్‌ఘడ్‌లో రమణ్‌సింగ్ ప్రభుత్వం ఇలాగే నయారాయ్‌పూర్ పేరుతో నగరానికి 30 కిలోమీటర్ల దూరంలో నూతన రాజధానిని నిర్మించి 15 సంవత్సరాలకు కూడా పూర్తి చేయలేకపోయింది. ఉద్యోగులు, ప్రజలు ఇంతదూరం వెళ్లిరావడానికి ఎన్నో వ్యయ ప్రయాసలకు లోనుకావల్సి వస్తోంది. ఎంతో సమయం రాకపోకలకు వృధా కావడమే కాకుండా అత్యవసర పరిస్థితులలో ఆరోగ్య సమస్యలు తలెత్తితే వైద్యం కూడా అందుబాటులో లేదు. ఇప్పుడు అమరావతిలోని రాష్ట్ర సచివాలయం కూడా అదే పరిస్థితుల్లో ఉంది. రైతులు గగ్గోలు పెడుతున్నా బలవంతంగా వారి నుండి భూములు సేకరించిన ఫలితంగా ముఖ్యమంత్రి తనయుడు లోకేష్ ఆ ఎన్నికలలో ఘోరంగా ఓడిపోయారు. రాజధానికి భూమిని సేకరించిన విధానాన్ని కూడా అందరూ తప్పు పట్టినప్పటికీ తెలుగుదేశం అధినేత కొంచెం కూడా పట్టించుకోలేదు. నేటికీ రాజధాని ఊహల రూపంలోనే ఉండగా దాని నిర్మాణం కోసం కేంద్రం ఇచ్చిన 2500 కోట్లు ఎంత మాత్రమూ సరిపోక అయోమయ స్థితి నెలకొంది. ఇటీవల తాజాగా కాగ్ వెలువరించిన నివేదికలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఐదేళ్లకాలంలో చేసిన ఖర్చుల్ని తీవ్రంగా పట్టుపట్టింది. అమరావతి కోసం 30వేల ఎకరాల భూమి సేకరించడాన్ని కూడా కాగ్ తీవ్రంగా విమర్శించింది. ఆ పథకం ఎంతమాత్రమూ విజయవంతమయ్యేది కాదని తేల్చి చెప్పింది. ఆర్థిక ప్రణాళిక లేకుండా సిఆర్‌డిఎ 33,476 కోట్ల రూపాయల ప్యాకేజీ ఒప్పందాలు నిబంధనలకు విరుద్ధమని అనధికారిక గ్రీవెన్స్ సెల్ నిర్మాణం కొరకు, ఇతర పనులకు 30 పనుల్లో 1,282.83 కోట్లు అడ్డుగోలుగా అడ్వాన్సులు చెల్లించారని ఆ పనులు జరగకపోవడం వలన సొమ్ము వెనక్కి వసూలు చేయాలని కాగ్ చెప్పింది. కన్సల్టెన్సీలకు ఇష్టానుసారంగా నామినేషన్‌పై 28.96 కోట్లు చెల్లించారని రూ. 46,400 కోట్ల డిపిఆర్‌లతో పథకాలు ప్రకటిస్తే వాటిపై కేంద్రం వివరణ కోరినా చంద్రబాబు ప్రభుత్వం స్పందించలేదని, అమరావతిలో పేదలు, రైతులకు కౌలు చెల్లింపులో కూడా అక్రమాలు చోటు చేసుకున్నాయని కాగ్ వివరించింది. వీటికి ఎవరు బాధ్యత వహిస్తారు. ?

## నిర్ణీత సమయంలో అర్జీలు పరిష్కరించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రోలుగుంట మండల ప్రధాన కేంద్రంలోని మండల పరిషత్ హాలు నందు బుధవారం ఉదయం నిర్వహించిన రోలుగుంట మండలానికి సంబంధించిన జగనన్నకు చెబుదాం, స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి స్వీకరించారు

జిల్లా కలెక్టర్ తోపాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ జాహ్నవి, ఆర్డీవో జయరామ్, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ అధికారి మంజులవాణి, మండల స్పెషల్ అధికారి ప్రసాద్ రావు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని సకాలంలో పరిశీలించి ధృవీకరించాలని అధికారులందరినీ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటనలను చేసి నివేదిక ను సమర్పించాలి అని ఆయన అన్నారు. ఈరోజు స్పందన ప్రోగ్రాంలో 383 అర్జీలు వచ్చాయి.

డివిజన్ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రేవిడీలో మెహర్ బాబా 15 వ వార్షికోత్సవం



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** రేవిడీ గ్రామం లో మెహర్ బాబా ప్రేమికులు, నిర్వాహకులు అయన ఎం ఎస్ బాపిరాజు ఆధ్వర్యంలో ఘనంగా మెహర్ కేంద్రం 15వ వార్షికోత్సవం జరిగింది. గ్రామం లో నగర సంకీర్తన, మందిర ప్రాంగణం లో సహ వాసు, కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ కేంద్ర బాబా ప్రేమికులు విజయ సారథి, ఎర్రి నాయుడు, విజయనగరం బాబా ప్రేమికులు కోళ్ల రామారావు తదితర మెహర్ బాబా ప్రేమికులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఈ కార్యక్రమం లో పాలుకొన్నరు . అదే రోజు కార్యనిర్వహకులు మధ్యాహ్నం హారతి అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

## ఉపాధి కల్పించే స్థాయికి మహిళలు ఎదగాలి



**విజయనగరం:** తనతో పాటు మరో పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి మహిళలు ఎదగాలని, వైఎస్ఆర్ క్రాంతి పథకం, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.కల్యాణ చక్రవర్తి పిలుపునిచ్చారు. వివిధ సంస్థల ద్వారా తీసుకున్న రుణలను సద్వినియోగం చేసుకోవాలని, వాటితో స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించి జీవనోపాదులు పెంచుకోవాలని కోరారు. లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో స్థానిక బిసి కాలనీలోని ఎస్‌బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ (ఆర్‌శెటి)లో క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జరిగిన రుణ వితరణ మహెూత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, లబ్దిదారులకు పెద్ద ఎత్తున రుణాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా డిఆర్‌డిఏ పిడి మాట్లాడుతూ, గతంతో పోలిస్తే మహిళలు పొదుపు చేసే స్థాయి బాగా పెరిగిందని చెప్పారు. తీసుకున్న రుణాలను సుమారు 99.7 శాతం తిరిగి చెల్లిస్తుండటంతో, రుణ పరపతి గణనీయంగా పెరిగిందని, ఇప్పుడు ఒక్కో సంఘం రూ.20 లక్షలు వరకు రుణాన్ని పొందే స్థాయికి ఎదిగిందని చెప్పారు. కేవలం మహిళా సంఘాలే కాకుండా, ఎన్నో రూపాల్లో వివిధ సంస్థల నుంచి రుణాలను పొందే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని, జీవనోపాదుల కల్పనకు కృషి చేయాలని కోరారు. ఈ ఏడాది సుమారు 1100 కోట్ల రూపాయలను బ్యాంకు లింకేజి ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మహిళల పొదుపు సొమ్మే వివిధ బ్యాంకుల వద్ద దాదాపు రూ.500 కోట్లు వరకు ఉందని చెప్పారు. తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించడం ద్వారా మరింత మందికి రుణాన్ని ఇచ్చే అవకాశం కలుగుతుందని పిడి అన్నారు.

మెప్మా పిడి సుధాకరరావు మాట్లాడుతూ, మహిళల రుణ పరపతి గణనీయంగా పెరడం వల్ల, రుణాలు ఇచ్చేందుకు ఇప్పుడు బ్యాంకులు పోటీ పడుతున్నాయని అన్నారు. రుణ పరిమితి కూడా బాగా పెరిగిందని, వివిధ సంస్థల ద్వారా యూనిట్లను స్థాపించుకొనేందుకు ఇప్పుడు రూ.2 కోట్లు వరకు రుణం తీసుకొనే వెసులుబాటు ఉందని చెప్పారు. తీసుకున్న రుణాలను వ్యక్తిగత అవసరాలు తీర్చేందుకు గతంలో వినియోగించుకొనేవారని, ప్రస్తుతం ఏదో ఒక స్వయం ఉపాధి యూనిట్‌ను స్థాపించడం ద్వారా జీవనోపాది పెంచుకోవాలని చూస్తున్నారని చెప్పారు. ప్రతీ మహిళా ఇతరులకు ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని కోరారు.

ఎల్‌డిఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ, బ్యాంకు రుణాలు అందరికీ అందాలన్న ఉద్దేశంతో అవుట్ రీచ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం బ్యాంకులు అందిస్తున్న రుణాల్లో సుమారు 20 శాతం మహిళా సంఘాలకే అందుతున్నాయని చెప్పారు. రుణాలను పొందేందుకు మహిళా సంఘాలే కాకుండా, ఇతర రంగాలకు కూడా ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తీసుకున్న రుణాలను తిరిగి సకాలంలో చెల్లించే ఆర్థిక క్రమశిక్షణ ఉంటే, మరింత మందికి రుణాలు లభిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ విజయ్ సుబ్రమణ్యం, నాబార్డు డిడిఎం నాగార్జున, డిఆర్‌డిఏ ఎపిడి సావిత్రి, పరిశ్రమలశాఖ ఎడి వంశీకృష్ణ, ఆర్‌శెట్టి డైరెక్టర్ రమణ, ఎఎల్‌డిఎం ప్రత్యూష, ఎపిజివిబి నుంచి సునీల్, డిపిఎం రవి, వివిధ బ్యాంకుల మేనేజర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఎస్‌బిఐ, ఎపిజివిబి, యూనియన్ బ్యాంకుల ద్వారా మెగా చెక్కులను అందజేశారు.

## గణపతి నవరాత్రులలో భాగంగా దీపాలంకరణ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణ మున్సిపాలిటిలో గల దిమిలి రోడ్ యాతపేటలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద మంగళవారం రాత్రి ఆర్ ఆర్ ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దీపారాధన చూపరలను ఆకట్టుకుంది.ఆ వీధిలో గల మహిళలు, భక్తులు జై విఘ్నేశ్వర అనే నామాన్ని స్మరిస్తూ ఎంతో భక్తిశ్రద్ధలతో దీపారాధన చేశారు.ఈ దీపాల కాంతులలో వినాయకుడి ప్రతిమ చూపర్లను ఎంతగానో అకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రఘు,గణేష్, రాజు, నవీన్, సాయి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గతంలో మంజూరైన ఇళ్ల బకాయిల చెల్లింపునకు అవకాశం



**విజయనగరం:** గ్రామాల్లో భూములు, స్థలాల ఆక్రమణకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి మండలస్థాయి అధికారులను ఆదేశించారు. ఈ తరహా వినతులపై వెంటనే స్పందించడం ద్వారా ఇటువంటివి సహించబోమనే సందేశాన్ని ఇవ్వాలన్నారు. గజపతినగరం మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండలస్థాయిలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ శ్రీ మయూర్ అశోక్, జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వినతులను ఆయా మండల స్థాయి అధికారులకు అందజేసి వాటిని నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా మండలస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వినతుల పరిష్కారంపై సమీక్షించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా వినతుల పరిష్కారానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని, దీనిని గుర్తించి తమ శాఖలకు సంబంధించిన వినతులను తమ స్థాయిలో పరిష్కరించగలిగితే వెంటనే పరిష్కరించాలని, జిల్లా స్థాయిలో పరిష్కరించాల్సినవి తమ జిల్లా శాఖ అధికారుల ద్వారా తెలియజేయాలన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాల్సిన అంశాలను క్రోడీకరించి అందజేయాలన్నారు. మండల స్థాయిలో అధికారుల మధ్య సమన్వయంతో చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని, మండల స్థాయిలో తహశీల్దార్, ఎంపిడిఓ, ఎస్.హెచ్.ఓ.లతో ఏర్పాటు చేసిన కమిటీ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో తరచూ సమావేశమై ఆయా సమస్యలపై చర్చించి పరిష్కరించాలన్నారు. ప్రజలు అందజేసిన వినతులను ఆయా శాఖలు పరిష్కరించాక వాటిని పరిష్కరించిన తీరుపై జిల్లా స్థాయిలో ఆడిట్ నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమైన వినతులను మళ్లీ తెరచి పరిష్కరించేందుకు ఆదేశాలు ఇస్తున్నట్టు చెప్పారు.

గజపతినగరం మండలంలో ప్రజా వినతుల పరిష్కారం సంతృప్తికరంగా వుందన్నారు. జిల్లా సగటుకంటే ఇక్కడ సంతృప్తి శాతం అధికంగా వుందని పేర్కొంటూ మండలస్థాయి అధికారుల బృందాన్ని అభినందించారు. అధికారులు మరింతగా చొరవ చూపి పంచాయతీల్లో రోడ్లు, డ్రెయిన్లు తదితర పనులను అందుబాటులో వున్న నిధులతో చేపట్టే అవకాశాన్ని పరిశీలించాలని చెప్పారు.

గజపతినగరంలో మొత్తం 115 వినతులు అందాయని వీటిలో అధికంగా రెవిన్యూ పరమైన అంశాలపైనే వినతులు వున్నాయని కలెక్టర్ మీడియా ప్రతినిధులతో చెప్పారు. రెవిన్యూ తర్వాత అధికంగా విద్యుత్ శాఖకు సంబంధించిన అంశాలపై వినతులు అధికంగా అందాయన్నారు. 2019 కంటే ముందు మంజూరైన గృహాలకు బిల్లుల చెల్లించాలని కోరుతూ పలు వినతులు అందాయని, వీటన్నింటినీ ఆన్‌లైన్‌లో తనిఖీ చేసి స్టేజ్ అప్‌డేషన్ చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఇటువంటి వినతులపై స్టేజ్ అప్‌డేషన్ చేసినపుడు ఆయా లబ్దిదారులకు 30 నుంచి 40 శాతం వరకు బిల్లులు వచ్చాయన్నారు. ఆయా ఇళ్ల లబ్దిదారులు ప్రభుత్వానికి దరఖాస్తులు అందజేస్తే వాటిని పరిశీలించి అర్హత మేరకు బిల్లుల చెల్లింపుకోసం సిఫారసు చేస్తారని పేర్కొన్నారు. ఫించన్లకు సంబంధించి ఆధార్‌లో వయస్సు తక్కువగా నమోదు అయినట్లు పలు ఫిర్యాదులు అందాయని, అయితే పదో తరగతి సర్టిఫికేట్ లేదా జనన ధ్రువపత్రం లేదా డాక్టర్ జారీచేసిన వయస్సు ధృవపత్రం వంటి తగిన ఆధారాలతో దరఖాస్తు చేసిన వారికి ఆధార్ కార్డులో వయస్సు మార్పులు చేసే అవకాశం వుంటుందన్నారు. కొత్త ఇళ్ల మంజూరుకు సంబంధించిన దరఖాస్తులను అర్హతలను పరిశీలించిన మీదట ఏ.ఇ.లు తమ లాగిన్ ద్వారా తదుపరి చర్యలు చేపడతారని పేర్కొన్నారు.

గజపతినగరంలో మొత్తం 115 వినతులు అందగా వీటిలో రెవిన్యూ అంశాలపై 28, ఫించన్లకోసం 34, గృహాలకు సంబంధించి 18, ప్రభుత్వ పథకాల మంజూరుకోసం 23, విద్యుత్‌కు సంబంధించిన సమస్యలపై 6, సదరంకు సంబంధించి 3, క్లాప్‌మిత్రల సమస్యలపై 1, రైతుభరోసా కేంద్రాల బిల్లుల కోసం 1 వినతులు అందాయి.

జగనన్నకు చెబుదాంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి.సహాదిత్ వెంకట్ త్రివినాగ్, ఆర్.డి.ఓ. శేషశైలజ, జిల్లాపరిషత్ సి.ఇ.ఓ. రాజ్‌కుమార్, డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

**బొండపల్లిలో ఇ - క్రాప్ తనిఖీలు**

బొండపల్లి మండలంలోని గొట్లాం, నెలివాడ, గరుడబిల్లి గ్రామాల్లో ఇ- క్రాప్ నమోదును జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి బుధవారం తనిఖీ చేశారు. గొట్లాంలో మండల సత్యం అనే రైతు పొలంలో ఇ - క్రాప్ నమోదును పరిశీలించారు. సంబంధిత రైతుతో మాట్లాడి వ్యవసాయ సిబ్బంది పంట నమోదు చేసిందీ లేనిదీ ఆరా తీశారు. గ్రామంలో భూసమగ్ర సర్వే విషయంపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. ఆయా పొలాల్లో సర్వే రాళ్లు వేసిందీ లేనిదీ తెలుసుకున్నారు. అనంతరం నెలివాడ, గరుడబిల్లి రైతులతో కలెక్టర్ మాట్లాడి వారు తమ పొలాల్లో ఏ పంటను వేసిందీ తెలుసుకున్నారు. నెలివాడకు సంబంధించి పలువురు రైతులు తమ పొలాల్లో వరి పండిస్తున్నట్టు చెప్పారు. నెలివాడకు చెందిన పలువురు కూరగాయలు పండించే రైతులతో కూడా కలెక్టర్ మాట్లాడారు. ఈ పర్యటనలో మండల తహశీల్దార్ ప్రసాదరావు, వ్యవసాయ అధికారి మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## మెదడు చురుగ్గా పనిచేయాలంటే ఈ పండు తప్పక తినాలి



అవకాడో పండు తెలియని వారుండరు. ఈ పండు శరీర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ పండులో ల్యూటిన్, జియాక్సంథిన్ అనే పోషకాలు ఉంటాయి. ఇవి హానికరమైన సూర్య కిరణాల నుంచి కళ్లను రక్షిస్తుంది. అంతేకాకుండా, అవకాడోలో ఉండే యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కంటి చూపును మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుది. అవకాడోలో మోనోశాచురేటెడ్ కొవ్వు, ఫైబర్ అధికంగా ఉంటాయి.

అవకాడో బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. ఫలితంగా స్థూలకాయం నుంచి తేలిగ్గా బయటపడవచ్చు. అవకాడో పండు గుజ్జును చికపీస్‌తో కలిపి తినవచ్చు. ఉదయం ఆరోగ్యకరమైన అల్పాహారంగా దీనిని తినవచ్చు.

నేటి యువతలో ఒత్తిడి, డిప్రెషన్ సమస్య తలెత్తుతోంది. రోజూ అవకాడో తినడం వల్ల ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. అవకాడోలో ఉండే ఫోలేట్ అనే పదార్థం మంచి మానసిక స్థితిని నిర్వహించడానికి సహాయపడుతుంది.

అవకాడోలో విటమిన్ బి, విటమిన్ బి1, విటమిన్ బి2, విటమిన్ బి3 పుష్కలంగా ఉంటాయి. దీనిలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలోనూ సహాయపడతాయి.

మటన్, డైరీ ఫుడ్స్ తినడం వల్ల శరీరంలో సంతృప్త కొవ్వుల స్థాయి పెరుగుతుంది. కాబట్టి ఈ సమస్యను నివారించడానికి అవకాడో తినొచ్చు. ఇందులో అసంతృప్త కొవ్వులు ఉంటాయి. అవకాడో శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది మీ మెదడును షార్ప్‌గా ఉంచడంతోపాటు అల్జీమర్స్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# పనీర్ ఎందుకు మంచిది?



ప్రతి ఇంటి వంటగదిలో కనిపించే ముఖ్యమైన పాల ఉత్పత్తుల్లో పనీర్. పనీర్‌లో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. పనీర్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల అన్నీఇన్నీ కావు. ప్రొటీన్ మూలం పనీర్. ముఖ్యంగా శాఖాహారులు పనీర్ ఇష్టంగా తింటారు. ఇది శరీర పనితీరుకు అవసరమైన 9 ముఖ్యమైన అమైనో ఆమ్లాలను అందిస్తుంది. ఇతర ఆహారాలతో పోలిస్తే ఇది ఆరోగ్యకరమైనది. దీన్ని రెగ్యులర్‌గా తినవచ్చు.

పనీర్ తక్కువ కార్బోహైడ్రేట్లు, అధిక ప్రొటీన్ కలిగిన ఆహారం. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పనీర్ తిన్న తర్వాత చాలా సమయంపాటు కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. కండరాల నిర్మాణంలో పనీర్ సహాయపడుతుంది. అలాగే కండరాల పెరుగుదల, మరమ్మత్తుకు అవసరమైన ప్రొటీన్‌ను అందిస్తుంది.

రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలోనే ఇది సహాయపడుతుంది. పనీర్‌లో ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. ఇది ఇన్సులిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు ఆకస్మికంగా పెరగకుండా నిరోధించడంలో ఇది సహాయపడుతుంది.

ఎముకలు, దంతాల ఆరోగ్య నిర్వహణకు అవసరమైన కాల్షియం, ఫాస్పరస్ పనీర్‌లో అధికంగా ఉంటుంది. పనీర్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. దీనిలో అధిక మొత్తంలో జింక్ ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడటంలో సహాయపడుతుంది.

పనీర్ విటమిన్ బి12 కూడా ఉంటుంది. ఇది మెదడు ఆరోగ్యానికి సహాయపడుతుంది. అలాగే నాడీ వ్యవస్థ పనితీరు సక్రమంగా నిర్వహిస్తుంది. ఒత్తిడి, ఆందోళనను తగ్గించి, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

# బెడ్ మీద నుంచే ఆఫీసు పనులు చేస్తున్నారా?

కరోనా వైరస్ ప్రభావంతో వర్క్ ఫ్రమ్ హోమ్స్ అనేవి ఎక్కువయ్యాయి. వర్క్ ఫ్రమ్ హోమ్ వచ్చాక చాలా మంది ఇళ్ల నుంచే పని చేయడాన్ని ఇష్ట పడుతున్నారు. ఆఫీసులో అయితే సపరేట్ గా కాబిన్ ఉంటుంది. కానీ ఎక్కువ మంది మంచం పై నుంచి వర్క్ చేస్తున్నారు. మంచి మీద నుంచి చేయడం సౌకర్య వంతంగా ఉన్నా కూడా.. దీంతో ఎన్నో అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. ముఖ్యంగా కళ్ల సమస్యలు, మానసిక ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. బెడ్ మీద నుంచి చేసేవారు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. మంచం మీద నుంచి వర్క్ చేస్తే ఎలాంటి సమస్యలు తలెత్తుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.



**సౌకర్యవంతంగా ఉండకపోవడం:** బెడ్ మీద నుంచి వర్క్ చేస్తూంటారు కానీ.. సౌకర్యవంతంగా ఉందా.. లేదా.. అన్న విషయాన్ని గమనించరు. బెడ్ మీద ఉండి వర్క్ చేయాలంటే మెడ, నడుము భాగాలు వంచాల్సి ఉంటుంది. గంటలు గంటలు అలా ఉండి పనిచేయాలంటే చాలా కష్టం. దీని వల్ల నడుము నొప్పి, మెడ పట్టేయడం, తల నొప్పి వంటివి వస్తూంటాయి.

**కళ్ల సమస్యలు:** మంచ మీద నుంచి చేయడం వల్ల కళ్లు దగ్గరగా పెట్టి చూడాల్సి వస్తుంది. కళ్లపై ఒత్తిడి కూడా పెరుగుతుంది. దీంతో కళ్ల సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

**మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంది:** మంచం మీద నుంచి పని చేయడం వల్ల వ్యక్తిగత జీవితంపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఎక్కువ సేపు పని మీద దృష్టి పెట్టడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో శరీరానికి కావాల్సినంత రెస్ట్ దొరకదు. కాబట్టి మానసిక ఆరోగ్యంపై ఎఫెక్ట్ పడే అవకాశాలు ఉన్నాయి.

**ఏకాగ్రత ఉండదు:** వర్క్ చేయడానికి సపరేటుగా స్పేస్ అంటూ ఉండాలి. బెడ్ మీద నుంచి వర్క్ చేయాలంటే ఏకాగ్రత నశిస్తుంది. ఇది కాస్త బద్ధకంగా మార్చేందుకు కారణం అవుతుంది. దీంతో వర్క్ లేట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా పని మధ్యలో నిద్ర పోయే అవకాశాలు ఉన్నాయి.

# జిడ్డు చర్మాన్ని క్లియర్ చేయడానికి ఈఫేస్ మాస్క్‌లను ట్రై చేయండి!




జిడ్డు చర్మం అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలలో ఉన్న ఒక సాధారణ చర్మ సమస్య. ఇది సేబాషియస్ గ్రంధుల అతి చురుకుదనం వల్ల వస్తుంది. చర్మంలో సెబమ్ అనేది నూనె అధిక ఉత్పత్తికి దారితీస్తుంది. ఫలితంగా, ఈ రకమైన చర్మం తరచుగా మొటిమలు మరియు మచ్చలు వంటి వివిధ చర్మ సమస్యలకు కారణం అవుతుంది. జిడ్డు చర్మంకి కారణాలు జీవనశైలి అలవాట్లు, పర్యావరణ కారకాలు వంటి అనేక కారణాల వల్ల సంభవించవచ్చు. ఇవి కాకుండా, ఇతర కారణాలు కూడా చర్మంలో అధిక సెబమ్ ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి, ఇది చర్మం మెరుస్తూ మరియు జిడ్డుగా మారేలా చేస్తుంది.

జిడ్డు చర్మం కలిగి ఉండటం, నలుగురిలో తిరగడానికి ఒక సవాలుగా ఉంటుంది. జిడ్డుగల చర్మానికి కొంచెం అధనపు సంరక్షణ అవసరం. వాతావరణ మార్పుతో, మన చర్మం అవసరం మారుతూ ఉంటుంది. దాని అనుగుణంగా కూడా చర్మంలో మార్పులు వస్తుంటాయి. చర్మంలో జిడ్డును శాశ్వతంగా నివారించడానికి అనేక సహజ చర్మ ఉత్పత్తులు ఉన్నాయి. అయితే మనం ఇంట్లోనే స్వయంగా తయారుచేసుకోగల మరియు ఎఫెక్టివ్ రిజల్ట్ ను ఇచ్చే ఫేస్ మాస్క్ లు ఉన్నాయి.

**జెలటిన్ మరియు నిమ్మ రసం :** జిడ్డుగల చర్మం కోసం ఉత్తమమైన ఫేస్ ప్యాక్‌లో నిమ్మరసం ఉండాలి, ఎందుకంటే ఇది విటమిన్ సి యొక్క పవర్‌హౌస్ మరియు మచ్చలను పోగొట్టేటప్పుడు మురికి, నూనె మరియు చనిపోయిన చర్మ కణాలను తొలగిస్తుంది. జిలాటిన్ పౌడర్ మాస్క్‌ని కలిపి ఉంచుతుంది మరియు పై తొక్కగా అద్భుతాలు చేస్తుంది. ఇందులో కొల్లాజెన్ కూడా పుష్కలంగా ఉంటుంది, ఇది చర్మ స్థితిస్థాపకతను మెరుగుపరుస్తుంది మరియు చర్మాన్ని దృఢంగా మరియు యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.

**ఎలా ఉపయోగించాలి:** ఒక కప్పు వెచ్చని నీటిలో ఒక టేబుల్ స్పూన్ జెలటిన్ పౌడర్ కలపండి. దీన్ని బాగా కలపాలి మరియు తాజాగా పిండిన నిమ్మరసం యొక్క మూడింట ఒక వంతు కప్పు వేసి కలపాలి. మీ T-జోన్‌కు మిశ్రమాన్ని వర్తించండి మరియు కడిగే ముందు కనీసం 15 నిమిషాలు ఆరనివ్వండి. ఇలా వారానికి రెండు సార్లు రిపీట్ చేయండి.

**గుడ్డు తెలుపు మాస్క్:** గుడ్డులోని తెల్లసొన చర్మం నుండి లోతుగా స్థిరపడిన బ్లాక్‌హెడ్స్‌ను తొలగించడమే కాకుండా రంధ్రాలను బిగుతుగా మారుస్తుంది. ఇది మృత చర్మ కణాలను తొలగించి, చర్మాన్ని కాంతివంతంగా మార్చే అద్భుతమైన పదార్థం.

**ఎలా ఉపయోగించాలి:** గుడ్డులోని తెల్లసొనను నురుగుతో కూడిన పేస్ట్‌గా గిలకొట్టండి. కొన్ని చుక్కల నిమ్మరసం వేసి మళ్లీ కలపాలి. ఇప్పుడు ఒక టిష్యూ పేపర్‌ని పట్టుకుని మీ చర్మంపై ఉంచండి. ఫేషియల్ బ్రష్ సహాయంతో ఈ మిశ్రమాన్ని కణజాలంపై అప్లై చేసి, చర్మానికి పూర్తిగా అప్లై చేయాలి. కనుబొమ్మలు మరియు కళ్ల చుట్టూ దూరంగా ఉంచండి. దీన్ని 15 నిమిషాలు ఆరనివ్వండి. మీ చర్మం బిగుతుగా అనిపించినప్పుడు, టిష్యూ పేపర్‌లను తీసివేయండి. బ్లాక్ హెడ్స్, అదనపు నూనె మరియు మురికి దానితో పాటు వచ్చేస్తాయి. చల్లటి నీటితో కడిగి మాయిశ్చరైజ్ చేయండి. వారానికి ఒకసారి దీన్ని పునరావృతం చేయండి.

**పసుపు మరియు చందనం మాస్క్:** గంధపు పొడి చర్మాన్ని శుభ్రపరుస్తుంది మరియు పసుపులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి బ్యాక్టీరియాను తొలగించడంలో సహాయపడతాయి మరియు మొటిమలను తగ్గించడంలో సహాయపడతాయి మరియు జిడ్డుగల చర్మం మరియు మొటిమలకు ఇది మంచి ఫేస్ ప్యాక్.

**ఎలా ఉపయోగించాలి:** జిడ్డు చర్మం కోసం ఈ పసుపు ఫేస్ ప్యాక్ చేయడానికి, ఒక చిన్న గిన్నెలో ఒక టీస్పూన్ గంధపు పొడి మరియు అర టీస్పూన్ పసుపు పొడిని కలపండి. తర్వాత, రెండు టేబుల్ స్పూన్ల సాదా పెరుగు వేసి మెత్తని పేస్ట్‌లా వేయండి. మీ ముఖాన్ని కడుక్కోండి, పొడిగా ఉంచండి మరియు మాస్క్‌ను సున్నితంగా వర్తించండి. సుమారు అరగంట పాటు అలాగే ఉంచి వృత్తాకార కదలికలో స్క్రబ్ చేయండి. తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. మీ ముఖాన్ని సరిగ్గా శుభ్రం చేసి, చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి మాయిశ్చరైజర్‌ని చేయండి.

**చార్కోల్ ఫేస్ మాస్క్:** చార్‌కోల్ పీల్-ఆఫ్ మాస్క్‌లు గత కొంతకాలంగా ట్రెండ్ లో ఉంది. యాక్టివేటెడ్ చార్‌కోల్ అనేది డిటాక్సిఫైయింగ్ ఏజెంట్, ఇది రంధ్రాలను అన్‌లాగ్ చేయడంలో సహాయపడుతుంది మరియు చర్మాన్ని మృదువుగా మరియు మచ్చలేనిదిగా చేస్తుంది. ఇది లోతుగా పాతుకుపోయిన బ్లాక్‌హెడ్స్ మరియు వైట్‌హెడ్స్‌ను తొలగిస్తుంది మరియు మీ ముఖం నుండి అదనపు నూనెను జాప్ చేయడంలో కూడా సహాయపడుతుంది. జిడ్డు చర్మం కోసం ఈ ఉత్తమ ఫేస్ ప్యాక్ మీకు తక్షణమే శుభ్రమైన, మెరిసే చర్మాన్ని ఇస్తుంది.

**ఎలా ఉపయోగించాలి:** ఇంట్లో బొగ్గు పీల్-ఆఫ్ మాస్క్ చేయడానికి, ఒక గిన్నెలో ఒక టీస్పూన్ జెలటిన్ పౌడర్ మరియు సగం టేబుల్ స్పూన్ యాక్టివేటెడ్ బొగ్గు పౌడర్ ను కలపండి. కొంచెం గోరువెచ్చని నీళ్ళు వేసి చిక్కని పేస్ట్‌లా చేయండి. టీ ట్రీ ఆయిల్ కొన్ని చుక్కలు వేసి కలపాలి. శుభ్రంగా మరియు పొడిగా ఉన్న ముఖంపై, ఫేస్ బ్రష్ సహాయంతో కళ్ళను మినహాయించే ప్రదేశాలలో మాస్క్ ను మందపాటి పొరను వర్తించండి. 25 నిమిషాలు పూర్తిగా ఆరనివ్వండి. ముసుగును జాగ్రత్తగా తొలగించండి. మీ ముఖం నుండి ప్రతి చివరి బిట్ మాస్క్‌ను పొందడానికి గోరువెచ్చని నీటిలో ముంచిన మృదువైన గుడ్డతో తుడవండి. మీ ముఖాన్ని కడిగి మాయిశ్చరైజ్ చేయండి.

**బేకింగ్ సోడా మరియు ఆపిల్ సైడర్ వెనిగర్:** బేకింగ్ సోడా డెడ్ స్కిన్ సెల్స్ ను స్క్రబ్ చేస్తుంది మరియు రంధ్రాల లోపల లోతైన మలినాలను తొలగిస్తుంది. ఇది మీ చర్మం యొక్క సహజ pH" తటస్తం చేయడంలో సహాయపడుతుంది అంటే మీ చర్మం తక్కువ నూనెను ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్ చర్మం యొక్క స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది, అదనపు నూనె ఉత్పత్తిని తగ్గిస్తుంది మరియు మొటిమలను ఎదుర్కోవడానికి యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది.

**ఎలా ఉపయోగించాలి:** జిడ్డు చర్మం మరియు మొటిమల కోసం ఈ ఫేస్ ప్యాక్ చేయడానికి, బేకింగ్ సోడా మరియు నీటిని కలపడం ద్వారా పేస్ట్ పొందడం ద్వారా ప్రారంభించండి, దానిని పక్కన పెట్టండి. మీ ముఖాన్ని గోరువెచ్చని నీటితో కడుక్కోండి లేదా మీ రంధ్రాలను తెరవడానికి ఆవిరి చేయండి. బేకింగ్ సోడా పేస్ట్‌ను మీ ముఖానికి అప్లై చేయండి. ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి పేస్ట్‌ను చర్మంపై మెత్తగా మసాజ్ చేయండి. ఒక నిమిషం పాటు అలాగే ఉంచి గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. చల్లటి నీటి స్ప్లాష్ చేయండి. చివరగా, మీ చర్మాన్ని దాని సహజ pH తిరిగి తీసుకురావడానికి పలచబరిచిన ఆపిల్ సైడర్ వెనిగర్ (కొన్ని చుక్కల నీటితో) టోనర్‌గా ఉపయోగించండి.

జిడ్డుగల చర్మం కోసం ఓట్ మీల్, ఆలివ్ ఆయిల్ మరియు పెరుగును ఉపయోగించి ఇంట్లో తయారుచేసిన ఫేస్ ప్యాక్‌ను క్లియర్ మరియు మచ్చలేని చర్మాన్ని కలిగి ఉంటుంది. వోట్మీల్ అదనపు నూనెను గ్రహిస్తుంది, సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది మరియు మంటను తగ్గిస్తుంది, ఇది జిడ్డుగల మరియు సున్నితమైన చర్మానికి అనువైనదిగా చేస్తుంది. పెరుగులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది, ఇది రంధ్రాలను సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి మరియు అన్‌లాగ్ చేయడానికి సహాయపడుతుంది, అయితే దాని ప్రోబయోటిక్స్ ఆరోగ్యకరమైన చర్మ అవరోధాన్ని ప్రోత్సహిస్తుంది మరియు జిడ్డును తగ్గిస్తుంది. మురికి మరియుజిడ్డు చర్మాన్ని బాగా క్లియర్ చేయడానికి మీరు నిమ్మరసం యొక్క చుక్కలను జోడించవచ్చు.

**ఎలా ఉపయోగించాలి:** వోట్మీల్ ను మెత్తగా పొడిగా రుబ్బుకోవాలి. రెండు టేబుల్‌స్పూన్ల గ్రౌండ్ వోట్‌మీల్‌ని తీసుకుని, అందులో నాల్గవ కప్పు సాదా పెరుగు, ఒక టేబుల్‌స్పూన్ ఆలివ్ ఆయిల్ మరియు సగం నిమ్మకాయ రసం కలపండి. ఒక నిమిషం పాటు బాగా కలపి పక్కన పెట్టండి. మీ ముఖాన్ని కడుక్కుని పొడిగా ఉంచండి, ఆపై మీ ముఖానికి ఈ మాస్క్ వేయండి. 20 నిమిషాల పాటు అలాగే ఉంచి తేలికపాటి క్లెన్సర్‌తో కడిగేయండి.

**శెనగపిండి మరియు పెరుగు:** శెనగలు ప్రకృతిలో లభించే అత్యుత్తమ ఎక్స్‌ఫోలియేటర్లలో ఒకటి, దీనిని బెసన్ అని కూడా పిలుస్తారు, ఇది చర్మాన్ని తేలికగా ఎక్స్‌ఫోలియేట్ చేయగలదు మరియు ముఖం నుండి మలినాలను, ధూళి మరియు నూనెను తొలగించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. జిడ్డు చర్మం కోసం ఈ సహజమైన ఫేస్ ప్యాక్‌ని ఎక్కువగా ఉపయోగించుకోవడానికి మీరు పెరుగును జోడించవచ్చు.

**ఎలా ఉపయోగించాలి:** మందపాటి పేస్ట్‌లా తయారయ్యేలా అన్ని పదార్థాలను బాగా కలపండి, ముఖం మరియు మెడపై సమానంగా వర్తించండి మరియు కనీసం 20 నిమిషాలు అలాగే ఉంచండి. కడిగేటప్పుడు రంధ్రాల లోపల ఏర్పడిన మలినాలను వదిలించుకోవడానికి సున్నితంగా స్క్రబ్ చేయండి.

# ప్రపంచ హృదయ దినోత్సవం




ఆధునిక జీవనశైలి, ఒత్తిడి కారణంగా టీనేజర్లలో గుండె సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయనేది మేల్కొలుపు. ఇదిలా ఉంటే రక్తపోటు, మధుమేహం, కొవ్వు నియంత్రణ, క్రమబద్ధమైన ఆహారం మరియు వ్యాయామం గుండె జబ్బులను నివారించవచ్చు. దీనిపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని జరుపుకుంటారు.

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు హృదయ సంబంధ వ్యాధుల కారణాలు, వాటి నిర్వహణ మరియు గుండె జబ్బులు ఉన్నవారి పట్ల మానవత్వం యొక్క వైఖరి, గుండెను ఎలా రక్షించుకోవాలి అనే విషయాలపై దృష్టిని ఆకర్షించే సాధనంగా వరల్డ్ హార్ట్ డే జరుపుకుంటారు.

వరల్డ్ హార్ట్ డే సెప్టెంబర్ 29, 2023న నిర్వహించబడుతుంది. గుండె ఆరోగ్యం, హృదయ సంబంధ వ్యాధులు, గుండెపై అధిక వ్యాయామం యొక్క ప్రభావం మరియు గుండెను ఎలా జాగ్రత్తగా చూసుకోవాలో అవగాహన కల్పించడానికి ఈ రోజు ఒక సందర్భం.

**వరల్డ్ హార్ట్ డే చరిత్ర** : ప్రపంచ హృదయ సమాఖ్య మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ అంతర్జాతీయ కార్యక్రమాన్ని రూపొందించాలని భావించాయి. 1997 నుండి 1999 వరకు వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా పనిచేసిన ఆంటోని బేయేస్ డి లూనా ఈ ఆలోచనను అమలు చేశారు. World Heart Dayనిజానికి సెప్టెంబర్ 24, 2000న నిర్వహించబడింది. ఈ ప్రపంచ ఈవెంట్‌లో పాల్గొనేందుకు 90కి పైగా దేశాలు ఒక్కటయ్యాయి. తరువాత, అంతర్జాతీయ ప్రపంచ హృదయ దినోత్సవాన్ని జరుపుకోవడానికి ఖచ్చితమైన తేదీని సెప్టెంబర్ 29గా నిర్ణయించారు.

: ప్రపంచ హృదయ దినోత్సవం యొక్క అంతిమ లక్ష్యం హృదయ సంబంధ వ్యాధులను తొలగించడం, నివారణ ప్రవర్తనల పట్ల ప్రపంచ దృష్టిని ఆకర్షించడం మరియు శరీరంలోని అటువంటి ప్రముఖ అవయవానికి సంబంధించిన సంభావ్య ప్రమాదాలను ఎలా నిర్వహించాలో ప్రజలకు అవగాహన కల్పించడం. ప్రపంచ జనాభాను ప్రభావితం చేసే వివిధ హృదయ సంబంధ సమస్యలు మరియు వ్యాధుల గురించి అవగాహన కల్పించడానికి వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ ఈ దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది.

**ప్రపంచ హృదయ దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశం:** పెరుగుతున్న గుండెపోటు మరియు ఇతర గుండె సంబంధిత కేసుల కారణంగా ప్రపంచ హృదయ దినోత్సవం గురించి చర్చ చాలా ముఖ్యమైనది. ఈ కార్డియోవాస్కులర్ సమస్యల వల్ల ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అనారోగ్యకరమైన ఆహారం మరియు నిశ్చల జీవనశైలి అన్ని వయసుల ప్రజల హృదయాన్ని ప్రభావితం చేస్తున్నాయి. దీనిపై అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం ఉద్దేశం.

**వరల్డ్ హార్ట్ డే థీమ్** : ప్రపంచ హృదయ దినోత్సవం 2023 యొక్క థీమ్ 'ప్రతి హృదయానికి హృదయాన్ని ఉపయోగించండి' అనేది హృదయ సంబంధ వ్యాధుల గురించి ప్రపంచ అవగాహనతో మరియు వ్యాధిని నిర్వహించడానికి చర్యల గురించి నేర్చుకోవడం. 'ప్రతి హృదయానికి హృదయాన్ని ఉపయోగించండి' అనే అంశంపై, "హృదయాన్ని ఉపయోగించండి" అంటే విభిన్నంగా ఆలోచించడం, సరైన నిర్ణయాలు తీసుకోవడం, సహనంతో ఉండటం మరియు ఇతరులకు సహాయం చేయడం.

**గుండె సంబంధిత వ్యాధులను ఎలా నివారించాలి**

1. తరచుగా పరీక్షలు చేయించుకోండి. 2. సమతుల్య ఆహారం తీసుకోండి. 3. శారీరక శ్రమను పెంచండి. 4. అధిక కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించండి. 5. అధిక రక్తపోటును నియంత్రించండి. 6. మీకు మధుమేహం ఉంటే, మీ రక్తంలో చక్కెరను నియంత్రించండి. 7. ధూమపానం మానేయండి.

## ఔటర్‌పై కంటైనర్ డ్రైవర్ నిర్లక్ష్యానికి యువకుడి బలి



ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో మేడ్చల్ జిల్లా మేడిపల్లిలోని పీ అండ్ టీ కాలనీకి చెందిన సింగిరెడ్డి జీవన్‌రెడ్డి (23) మృతి చెందాడు. కారు నుజ్జునుజ్జవడంతో ఘటనా స్థలం భీతావహంగా మారింది. కంటైనర్ లారీ డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం ఘటనకు కారణమైంది. అబ్దుల్లా పూర్‌మెట్ పోలీసుల వివరాల ప్రకారం.. జీవన్‌రెడ్డి సోమవారం సాయంత్రం తన కారులో ఔటర్ రింగురోడ్డు మీదుగా చాంద్రాయణగుట్ట ప్రాంతానికి బయలుదేరాడు. ఆయన నాలుగో వరుసలో ప్రయాణిస్తున్నాడు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తారామతిపేట్ ప్రాంతంలోని ఎగ్జిట్ 10 సమీపానికి చేరుకున్న వేళ.. ముందు వెళ్తున్న కంటైనర్ లారీ డ్రైవర్ ఎలాంటి సిగ్నల్ ఇవ్వకుండా వాహన వేగం ఒక్కసారిగా తగ్గించి మూడో వరుస నుంచి నాలుగో వరుసలోకి వచ్చాడు. వెనుక నుంచి జీవన్‌రెడ్డి కారు లారీని బలంగా ఢీకొట్టి చొచ్చుకొని వెళ్లింది. అందులో ఇరుక్కుని అక్కడికక్కడే మృతిచెందాడు. లారీ డ్రైవర్ దినేష్‌కుమార్ వర్మపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతున్న జీవన్‌రెడ్డి చదువులు పూర్తి కాగానే విదేశాలకు వెళ్లే ఆలోచనలో ఉన్నాడని తండ్రి నరేందర్‌రెడ్డి తెలిపారు.

## తాడి కాలనీలో అన్న సమారాదన



**పరవాడ,(విశాఖ సమాచారమ్):** శ్రీ శ్రీ సిద్ధి వినాయక నవరాత్రులు సందర్భంగా గురువారం పరవాడ మండలం తాడి కాలనీ (శ్రీ సిద్ధి వినాయక అయ్యప్ప సహిత కుమారు స్వామి గుడివద్ద )వినాయక అనుపు సందర్భంగా భారీ అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. భక్తులు అందరూ భక్తి శ్రద్ధలతో అన్న ప్రశాదాన్ని స్వకరించవలసిందిగా కోరారు.

## పరవాడ సబ్ స్టేషన్ వద్ద బస్ షెల్టర్ నిర్మించండి మహాప్రభో!



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ సబ్ స్టేషన్ సెంటర్లో బస్ షెల్టర్ లేక ప్రయాణికులు, విద్యార్థులు, ప్రజలు నాన అగచాట్లు పడుతూ బస్ షెల్టర్ నిర్మించండి మహాప్రభు అంటూ అధికారులను, ప్రజా ప్రతినిధులను వేడుకుంటున్నారు. వర్షానికి, ఎండకి నిలువ నీడ లేక మా పరిస్థితి ఇంతే అంటూ ప్రజలు సర్దుకుపోతున్నారు. వందల కొలది ఫార్మా పరిశ్రమలు ఉన్న వాటి సిఎస్ఆర్ నిధులతో ఎక్కడెక్కడో సేవా కార్యక్రమాలు చేపడుతున్న, ఇక్కడ ప్రజలకు ఉపయోగపడే బస్సు షెల్టర్ నిర్మించడానికి ఒక్క పరిశ్రమ యాజమాన్యం కూడా ముందుకు రాలేదని అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఇక్కడ ప్రజలు , విద్యార్థులు యొక్క ఇబ్బందులపై దృష్టి సారించి బస్ షెల్టర్ నిర్మాణానికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## తగరంపూడి పిహెచ్ సిని సందర్శించిన జిల్లా కలెక్టర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని తగరంపూడి పిహెచ్సి పరిధిలోని మామిడిపాలెం సచివాలయంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య శ్రీ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ లో నిర్వహిస్తున్న పైలట్ క్యాంపును జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పరిశీలించారు. ఈ క్యాంపుకు 351 మంది ఓ.పి.కి వచ్చారని వారికి పరీక్షలు చేసి 27 మందికి వైద్యానికి సిఫార్సు చేశామని డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ ఎ హేమంత్ తెలిపారు. జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్ డాక్టర్లు వచ్చి పరీక్షలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ డబ్ల్యు ఎస్ ప్రత్యేక అధికారి మంజులవాణి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ మణి భూషణ్ కు రాష్ట్ర పర్యాటకశాఖ "ఉత్తమ పర్యాటక చిత్రం " ప్రతిభా పురస్కారం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ వారి నిర్వహణలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రముఖ వెబ్ ఛానల్ టీవీ టూరిజం వారి సమర్పణలో ప్రముఖ దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ మణి భూషణ్ గారి దర్శకత్వంలో ప్రకృతిరమణీయతను కళ్ళకు కట్టినట్లు రూపుదిద్దుకున్న చిత్రం " అగ్రి టూరిజం " ఎంపవర్ ఎర్త్ అనే ఉపశీర్షిక తో విడుదలైన డాక్యుమెంటరీ ఎంతోమంది ప్రముఖల ప్రశంసలు పొందింది, ఈ చిత్రానికి రాష్ట్రప్రభుత్వం ప్రతి ఏటా సెప్టెంబర్ 27న ఎంతో ప్రతిష్టాత్మకంగా మరియు అంగరంగ వైభవంగా జరిపే ప్రపంచ పర్యాటక దినోత్సవం కార్యక్రమం లో భాగంగా జరిగే ప్రతిభా పురస్కారాల్లో భాగంగా ఉత్తమ పర్యాటక చిత్రం అవార్డు ను డాక్టర్ మణి భూషణ్ దర్శకత్వంలో వచ్చిన ఆణిముత్యం "అగ్రి టూరిజం " కు ప్రతిభా పురస్కారం అవార్డును రాష్ట్ర ప్రభుత్వ పర్యాటకశాఖ వారు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లో జరిగిన కార్యక్రమం లో "ఉత్తమ పర్యాటక చిత్రం" అవార్డు తో ముఖ్య అతిది ఆర్ కె రోజ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి మరియు మల్లాది విష్ణు, పర్యాటక శాఖ ఎం డి కన్నబాబు మరియు ఇతర కలెక్టర్ ల చేతులమీదుగా ఘనంగా సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా డాక్టర్ మణి భూషణ్ మాట్లాడుతు పర్యాటకం మరియు వ్యవసాయం రెండు మానవజాతి మనుగడకు ఆయువుపట్టులాంటివి అలాంటి రెండురంగాలను ఒకటి గా చేసి అగ్రి టూరిజం అనే కాన్సెప్ట్ ద్వారా ప్రజలకు మన వ్యవసాయ పద్దతులను , ప్రకృతి , సహజ వనరులను ఉపయోగించి చేసే వ్యసాయాన్ని అందరు తెలుసుకునేలా , ఉపాధి మరియు ఆర్థిక స్వావలంబన పొందేలా ప్రతి రైతు తన పంటను, తన భూమిని, తాను చేసే పని అందరికి పరిచయం చేసేలా , వ్యవసాయం మరియు పర్యాటకం అభివృద్ధికి దోహదపడేలా ఈ విధానం సరిక్రొత్త ఆవిష్కరణలు అన్నిటిని అందరికి చైతన్యం తీసుకువచ్చేలా ఈ చిత్రం ఉంటుందని . మంచి చిత్రాలను అందించేలా మా సేవలు వినియోగించు కుంటున్న వారికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ అవార్డు ద్వారా పర్యాటకం పై ఉన్న భాద్యత మరింత పెరిగిందని రాబోయో రోజుల్లో ఎన్నో వినూత్న ఆవిష్కరణలతో అందరిని అలరించే ప్రయత్నం చేస్తామని విశాఖ ప్రజలు అందరికి రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సీఈఓ సీత రామ స్వామి , ఎడిటర్ నీరజ, హీరో నిర్మాత ఆదిత్యభూషణ్ పాల్గొని దర్శకుడు డాక్టర్ మణి భూషణ్ కు శుభాభినందనలు తెలిపారు.

## కౌగుంట గ్రామం లో ఫ్యామిలీ ఫిజీషియన్ ఉచిత వైద్య శిబిరం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** ఫ్యామిలీ ఫిజీషియన్ ఉచిత వైద్య శిబిరం ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు తెలిపారు మండలంలో కవగుంట గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఈ ఉచిత శిబిరంలో రావికమంతం పి హెచ్ సి వైద్యులు డాక్టర్ దుర్గాప్రసాద్ 64 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. గతంలో ఇటువంటి కార్యక్రమం ఎన్నడు లేదన్నారు . 104 వెహికల్ , క్వాలిఫైడ్ పిహెచ్సి వైద్యుని తోపాటు వారి సిబ్బంది కలసి ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం వలన ఎంతో మంది రోగులకు మేలు చేకూరుతుందన్నారు. అదేవిధంగా ఇళ్లవద్ద మంచం పైనే ఉన్న రోగులకు సైతం వైద్య పరీక్ష లు నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడం ఎంతో ఆనందదాయకమన్నారు. నిజమైన పేద ప్రజలకు ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతగానో మేలు చేకూరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో mlhp వరలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, anm వరలక్ష్మి, ఆశ రాము, నూకరత్నం ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరి ఆర్గానిక్ ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలి




**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ ఫార్మా సిటీలో కోరిఆర్గానిక్ ఫార్మా ప్రమాదంపై సమగ్రమైన విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం పరవాడ ఫార్మసిటీలో నిరసన కార్యక్రమం సిఐటికే ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కొరి ఆర్గానిక్ ఫార్మా పరిశ్రమలో రియాక్టర్ యాంగిల్స్ బిగిస్తుండగా జరిగిన ప్రమాదంలో రాజారావు మృతి చెందాడని వారి కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ప్రమాదంపై ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ సమగ్ర విచారణ చేయాలని అన్నారు .ఈ పరిశ్రమలో గత రెండుసార్లు ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదంతో మూడో ప్రమాదం జరిగిందని భద్రత ప్రమాణాలకు యాజమాన్యాలు పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు. భద్రతని యాజమాన్యాలు గాలికి వదిలేస్తున్నాయని లాభాలే పరమార్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు , ప్రభుత్వ పెద్దలు హడావిడి చేస్తున్నారే తప్ప శాశ్వతమైన పరిష్కారానికి భద్రతా ప్రమాణాలు పాటించడానికి భద్రత ఆడిట్ నిర్వహించడానికి ప్రభుత్వాలు చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ఫార్మా పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలపై ఆడిట్ నిర్వహించాలని అన్నారు . దీనిపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి అప్పలరాజు రమణ గొల్లవెల్లి చిట్టిబాబు, మునలి నాయుడు, పి శేషు ,జి పెంటారావు ,జే బాబురావు, పి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల పై ఆసక్తి చూపించాలి... ఎంపీపీ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముషిడివాడ పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి మూడు జిల్లాలు రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు , జడ్పీటీసీ పైల సన్యాసిరాజు , సర్పంచ్ పళ్ళ నాగమణి , కబాడీ అప్పారావు విచ్చేసి బుధవారం ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ నేటి యువత క్రీడల పై ఆసక్తి చూపించాలని, మానసిక ఆనందం, శారీరక దృఢత్వం, ఒత్తిడిని అధిగమించడానికి క్రీడలు దోహదం చేస్తాయని, ఏకాగ్రత అభివృద్ధి చెందడా నికి క్రీడల దోహదపడతాయిని ప్రతి ఒక్కరు క్రీడస్ఫూర్తిని పెంపొందించు కోవాలని విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. ఈ ఆటల పోటీలు నందు టెన్నికాయిట్ పోటీలను నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, ఉప సర్పంచ్ బండారు రామరావు, పిఎసిఎస్ చైర్మన్ బురద రాజు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్ల కనకరావు, వై.సి.పి నాయకులు నందవరపు శ్రీను, కలవల పల్లి సత్యనారాయణ , యలమర్తి బుజ్జి, పైల పైడం నాయుడు, చీపురుపల్లి శ్రీనివాసరావు, ఎంఈఓ దివాకర్,సాయి శైలజ, పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గణపతి ఉత్సవాలు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరంలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రాత్రితో ఉత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా పండిత సత్కారం జరిగింది. ప్రతి ఏడాది నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా పలువురు పండితులను, ప్రముఖులను, పత్రికా విలేకరులకు , ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో కమిటీ గౌరవ అధ్యక్షులు పి జయదేవ్, చైర్మన్ పి సతీష్, సి ఐ శ్రీనివాస్ సత్కరించి ఆశీర్వచనాలు అందించారు.

## విశేష అలంకరణలో గణపతి



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** విశేష అలంకరణలో గణపతి స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో గణపతి నవరాత్రి ఉత్సవ ముగింపు సందర్భంగా మంగళవారం సాయంత్రం ప్రదోషకాలంలో పత్ర పుష్ప ఫల విశేష అలంకరణ లో కార్యసిద్ధి గణపతి భక్తులకు దర్శనం వచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు పండిత ఆశీర్వచనం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. అనేకమంది భక్తులు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.

## జిల్లా జాయింట్ సెక్రెటరీగా శ్రీనివాస్ ఎన్నిక



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా ఏపీయూడబ్ల్యూజే సంయుక్త కార్యదర్శిగా చోడవరం జర్నలిస్ట్ ఫోరం సభ్యులు కోవెల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అనకాపల్లిలో జరిగిన జిల్లా మహాసభలో ఎన్నిక జరిగినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సిజె ఎఫ్ అధ్యక్షు కార్యదర్శులు శ్రీనివాసు, నవకుమార్, చోడవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డివియం నాయుడు మిగిలిన సభ్యులు అతడు సత్కరించి అభినందించారు.

## గణపతి స్వాములు పాదయాత్ర



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** వినాయక చవితి పురస్కరించుకొని మాలలు ధరించిన గణపతి స్వాములు మంగళవారం రాత్రి మాడుగుల నుంచి చోడవరం స్వయంభూ వినాయకుని దర్శించుకున్నేందుకు పాదయాత్ర ప్రారంభించారు. బుధవారంతో వారి దీక్ష ముగుస్తున్న నేపథ్యంలో తెల్లవారుజామున స్వయంభు ఆలయంలో జరిగే హెూమ కార్యక్రమంలో పాల్గొని అనంతరం స్వామివారి దర్శించుకుని దీక్ష విరమించేందుకు వీరంతా కాలినడకన బయలుదేరారు. మాడుగులలో ఈ ఏడాది 30 మందికి పైగా భక్తులు గణపతి మాలలు ధరించారు

### రూ.1.60 లక్షల మంది సచివాలయ సిబ్బందితో పేవలను అందిస్తున్న ఘనత ప్రభుత్వానిదే

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** ప్రశ్నోత్తరాలు చర్చలో పాల్గొన్న శాసనసభ సమావేశాలు నాలుగవ రోజు మంగళవారం జరిగిన ప్రశ్నోత్తరాల చర్చలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, బూడి ముత్యాలనాయుడు పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. గ్రామ వార్డ్ సచివాలయలు ఏర్పడక ముందు సంక్షేమ పథకాల పట్ల, ధృవీకరణ పత్రాలకు సంబందించి అవగాహన ఉండేది కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 15, 004 సచివాలయల ద్వారా ఎనిమిది శాఖలకు సంబంధించిన సేవలను రూ.1.60 లక్షల మంది సచివాలయ సిబ్బందితో అందిస్తున్న ఘనత ప్రభుత్వానిదన్నారు.

### ఈనెల 29న గోవాడ షుగర్స్ మహాజనసభ

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 29న గోవాడ చక్కెర కర్మాగారం రైతు మహాజన సభ నిర్వహించనున్నట్టు ఫ్యాక్టరీ ఎండి వి సన్యాసినాయుడు బుధవారం తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఫ్యాక్టరీ ఆవరణలో జరిగే ఈ మహాసభకు సభ్యులందరూ విధిగా హాజరుకావాలని కోరారు ఫ్యాక్టరీ పర్సన్ జార్జ్ జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అలాగే స్థానిక ఎమ్మెల్యే కరుణ ధర్మ శ్రీ కూడా హాజరవుతారన్నారు. ఫ్యాక్టరీకి సంబంధించి వివిధ అంశాలపై చర్చ జరుగుతుందని తెలిపారు

# 40 లీటర్లు నాటు సారా పట్టివేత



రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధి కుందం పేట గ్రామం కి వెళ్లే మార్గం లో ఈరోజు పోలీస్ వారు వాహనాలు తనిఖీ చేస్తుండగా టీవీఎస్ ద్విచక్ర వాహనంపై తరిలిస్తున్న 40 లీటర్లు నాటు సారా ని ద్విచక్ర వాహనం ని స్వాదిన పరచుకొని ఒక వ్యక్తి ని అదుపు లోకి తీసుకున్నట్టు కొత్తకోట సబ్ ఇన్స్పెక్టర్ ఏ. విభూషణ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా నాటు సారా తయారు చేసిన అమ్మిన కఠినం చర్యలు ఉంటాయని తెలిపారు.

## అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించిన మందపాటి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీ.వీ.ఎం.సీ అనకాపల్లి జోనల్ కార్యాలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అన్న సమారాధన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు ప్రారంభించారు.జోనల్ కమిషనర్ పి. వెంకటరమణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, మాజీ కౌన్సిలర్ బొడ్డేడ అప్పారావు, జీవీఎంసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విడుదల కోసం యజ్ఞం

చోడవరం, (విశాఖ సమాచారమ్): టిడిపి అధినేత చంద్రబాబు విడుదల కోసం చోడవరం పట్టణంలో స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు యజ్ఞం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో విఘ్నేశ్వర స్వామికి ఆయన విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ తప్పు చేయని చంద్రబాబును అన్యాయంగా అక్రమంగా వైసిపి ప్రభుత్వం అరెస్టు చేయించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# ముగిసిన గణపతి దీక్షలు

చోడవరం, (విశాఖ సమాచారమ్): గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన గణపతి దీక్షలు బుధవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా మాల ధరించిన గణపతి స్వాములు అందరూ బుధవారం ఉదయం చోడవరం జరిగిన హోమ కార్యక్రమంలో పాల్గొని అనంతరం మాల విసర్జన చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. గణపతి దీక్ష మాలధారణ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఆలయ అర్చకుడు కొడమంచిలి చలపతి చెప్పారు.

## జిల్లా స్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన ఎంపీపీ



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పి.డి వెంకటరావు పర్యవేక్షణలో జరగనున్న జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను బుధవారం స్థానిక కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంపీపీ బోదెపు గోవింద్ ప్రారంభించారు.రాష్ట్ర స్థాయి ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక కోసం ఈ పోటీలలో విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో గల 15 నియోజకవర్గాల బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, వైసీపీ నాయకులు దూది నర్సింహ మూర్తి,ఎంఈఓ 2 పి.అరుణ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు వై వి రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అనకాపల్లి ఆర్టిసి కాంప్లెక్స్ లో బాబుతో నేను కార్యక్రమం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): చంద్రబాబు నాయుడికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే జగన్ రెడ్డి అక్రమ కేసులు పెడుతున్నాడని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ లో మాజీ ఎమ్మెల్యే పీలా బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ .2024ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం, సైకో జగన్ రెడ్డి జైలుకి వెళ్ళడం ఖాయం అని అన్నారు. 2024ఎన్నికలలో వైకాపా పార్టీని బంగాళా ఖాతంలో కలపడం ఖాయం అని అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ,యువగళం పాదయాత్రలకూ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు అని, అది చూసి ఓర్వలేకే అక్రమ కేసులు అని అన్నారు.. ఈ సంధర్బంగా పల్లెవేలుగు బస్సు ఎక్కి తాళ్ళపాలెం వరకు ప్రయాణించి, ప్రయాణికులకు చంద్రబాబు నాయుడి పై పెట్టిన అక్రమ కేసులను వివరించారు. ఇప్పుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు.అసలు నిధులు మంజూరు కాకుండా పనులు ప్రారంభం అవ్వని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు పై కేసులు మోపడం జగన్ రెడ్డి సైకోయిజనికి నిదర్శనం అని అన్నారు.చంద్రబాబుపై అక్రమ కేసులకు సహకరించిన అధికారులను తప్పకుండా జైలుకి పంపిస్తామాని హెచ్చరించారు .19రోజులు గడుస్తున్నా చంద్రబాబు చేసిన అవినీతి ఏమిటో ప్రభుత్వంనుండి సమాధానం లేదనీ అన్నారు.చంద్రబాబు నాయుడి విజన్ ఏమిటో దేశ విదేశాలలో ఉన్నఐటీ ఉద్యోగులను అడిగితే తెలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పచ్చికూర రాము, ఆళ్ళ రామచంద్రా రావు, కాండ్రేగుల సతీష్ కుమార్, ర్యాలీ సత్య రమేశ్,సూరి సతీశ్ కుమార్, గైపూరి త్రినాథ్, షేక్ ఖాదర్, ముప్పిడి మణికంఠ, ఈశ్వరరావు, వేగి సాయి, సేనాపతి బుజ్జి,సింగంపల్లి రాజు, కండువా నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పలు అన్న సమారాధన కార్యక్రమాలను ప్రారంభించిన రత్నాకర్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాలు నియోజకవర్గంలో మనంగా జరుగుతున్నాయి. స్థానిక కస్బా వీధిలో విశ్వబ్రాహ్మణులు నెలకొల్పిన శ్రీ సంపత్ వినాయకుడిని అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ సందర్శించారు. కమిటీ సభ్యులు ఆయన్ని సాదరంగా స్వాగతించి శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు స్వామివారికి పూజలు చేసి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఉత్సవాలలో భాగంగా 9వ రోజున శ్రీ పెద రామస్వామి ఆలయంలో నెలకొల్పిన శ్రీ సిద్ధి వినాయకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

పట్టణంలోని గవరపాలెంలోని వేగి గౌరీష్ గారి వీధిలో నెలకొల్పిన వినాయకుడిని దర్శించుకుని అక్కడ ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధనను రత్నాకర్ ప్రారంభించారు.

కమిటీ సభ్యులు ఆయనకు స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరం సంతబయలు వద్ద శ్రీ అన్నపూర్ణాదేవి గుడి వద్ద వినాయక స్వామి వారి అన్న సమారాధనను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాలలో కమిటీ సభ్యులు కొణతాల భాస్కర్, పీలా శ్యామ్, కోటిపల్లి జేజిబాబు, పీలా రాముడు, బుద్ధ జగన్,మధల భిమేష్, కోటిపల్లి శ్రీను సోమవారంబీశెట్టి వరకుమార్ , భీశెట్టి సౌజన్య , శొంఠ్యణ సతిష్,సంతోష్,గొర్తి సతిష్,పెడపాటి శ్రీను, ధవలేశ్వరం లక్ష్మణ్ ,కోటిపల్లి తేజ, రాజా,రమేష్, బొడ్డపాటి చిన రాజా రావు, వామాల కాశి, కటారి దేముడు, తలుకు రవి, భీశెట్టి వరకుమార్ దాడి శ్రీను, యింటి త్రినాధ్, సాలావు నాగేంద్రబాబు, నందవరపు కుమార్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యా పరిషత్ కళాశాలలో నిర్వహించిన హిందీ "ప్రజ్ఞా" పత్రిక విడుదల కార్యక్రమం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): "ప్రజ్ఞా" పత్రిక విడుదల కార్యక్రమం గాయత్రీ విద్యా పరిషత్ కళాశాలలో డిగ్రీ మరియు పిజి.కోర్సుల సెమినార్ హాల్లో ఘనంగా జరిగింది.

ప్రార్థనా గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. డాక్టర్ కె. అనిత కార్యక్రమాన్ని ప్రారంభించి తన నిర్వహణలో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు.

ప్రారంభోపన్యాసంలో గాయత్రీ విద్యా పరిషత్ కళాశాల ఉపాధ్యక్షులు శ్రీమతి దక్షిణామూర్తి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, సృజనాత్మక ప్రతిభ, వ్యక్తిత్వం సర్వతోముఖాభివృద్ధికి పత్రిక ప్రచురణ దోహదపడుతుందన్నారు.ఈ సందర్భంగా సంపాదకీయానికి శుభాకాంక్షలు తెలిపారు. బోర్డు మరియు విద్యార్థులు. గాయత్రీ విద్యా పరిషత్ సభ్యులు ఎం.ఎస్.కామేశ్వర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల సృజనలు వారికి వాస్తవికతను అందించడమే కాకుండా వ్యక్తిత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు.

గాయత్రీ విద్యా పరిషత్ సభ్యుడు ఆచార్య వి.ఎస్.ఆర్. కృష్ణ ప్రసాద్ జీ మాట్లాడుతూ "ప్రజ్ఞా" పత్రిక తప్పకుండా అభినందనీయం.విద్యార్థుల సృజన చూస్తుంటే వారిలోని ఆసక్తి, ప్రతిభ, వాస్తవికత కనువిందు చేస్తున్నాయి.వారిలో సాహిత్యం పట్ల ఆసక్తి రోజురోజుకు పెరిగి భవిష్యత్‌లో గివ్‌గా మారాలని ఆకాంక్షించారు. మంచి సాహితీవేత్తగా ఎదిగి సమాజానికి దిశానిర్దేశం చేస్తూ ఆయనను ఆశీర్వదించారు. పుస్తకాన్ని సమీక్షిస్తూ డా.శాంతి మాట్లాడుతూ హిందీ విభాగం పత్రిక "ప్రజ్ఞ" తప్పకుండా అభినందనీయమని.. విద్యార్థుల సృజనలను చూస్తుంటే వారిలో ఆసక్తి, ప్రతిభ, వాస్తవికత కనిపిస్తాయని.. సరైన సమయంలో దిశానిర్దేశం, స్ఫూర్తిని అందిస్తే అప్పుడు లక్ష్యాన్ని సాధించవచ్చు, దానిని పొందడం సులభం అవుతుంది. విద్యార్థుల సృజనాత్మక ప్రయత్నాలను, అందమైన భావాలను పత్రిక ద్వారా అందించడం చాలా సంతోషంగా ఉందని, సంపాదక వర్గాన్ని కూడా ఆశీర్వదించారు.

ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.రజనీ జీ హర్ష్ విద్యార్థులకు తన ఆశీస్సులు తెలియజేసారు. చైర్మన్ ఆచార్య పి శ్రీనివాసరావు జీ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఆచార్య సోమరాజు జీ, రీసెర్చ్ డైరెక్టర్ ఆచార్య పీవీ శర్మ జీ, గాయత్రీ విద్యా పరిషత్ డైరెక్టర్ (ఎంవిపి శాఖ) ఆచార్య ఆనంద్ అయ్యగారి, పౌరసంబంధాల అధికారి శేష్ పద్మాజీ తదితరులు విద్యార్థులను ఆశీర్వదించారు.

ముగింపులో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. రమణి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమం ముగిసింది.

## నాయి బ్రాహ్మణ సంఘానికి 50 వేలు ఆర్థిక సహాయం అందించిన యం వి ఆర్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని నాయి బ్రాహ్మణ సంఘం అభివృద్ధి కొరకు ప్రముఖ వ్యాపారవేత్త, సేవాతత్పరుడు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) 50 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు .ఈ మేరకు మంగళవారం స్థానిక విజయ రెసిడెన్సీ నందు జిల్లా స్థాయి లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పలువురి తో మాట్లాడారు.అనంతరం నాయి బ్రాహ్మణ సంఘం నాయకులకు ఎం వి ఆర్ చేతుల మీదుగా సొమ్మును అందించారు. అదేవిధంగా నరసింగరావు పేటలోని తన కార్యాలయం వద్ద .. ముత్యాలు సతీష్(సంజూ బాబు) చేతుల మీదుగా గణపతి ఉత్సవాలకు ఆహ్వానం మేరకు బియ్యం బస్తాలు ఆర్థిక సహాయం ను అందించారు. అలాగే, చోడవరం నియోజకవర్గం పరిధి నందు ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాలులో భాగంగా అన్నసంతర్పణ నిమిత్తం బియ్యం బస్తాల ను ముత్యాలు సతీష్ చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాస్టారుగా మారి విద్యార్థులకు పాఠాలు చెప్పిన ఎంపిపి సూరిబాబు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని కోడూరు సచివాలయం పరిధిలో ఉన్న మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ ని సందర్శించిన మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు కాసేపు ఉపాధ్యాయుడుగా మారి విద్యార్థులకు పాఠాలు చెప్పారు. బ్లాక్ బోర్డుపై తెలుగు కఠిన పదాలు, లెక్కలు స్వయంగా వ్రాసి విద్యార్థులకు బోధించారు. విద్యార్థుల ను ప్రశ్నలు వేసి సమధానాలను రాబట్టారు . అనంతరం మిడ్ డే మిల్స్ రుచి చూసి సంతృప్తి వ్యక్తపరిచారు పిల్లలందరికీ రుచికరమైన భోజనం వడ్డించాలి అని అలాగే వర్షాకాలంలో సీజనల్ జ్వరాలు రాకుండా ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి శ్రీనివాసరావు, వార్డ్ నెంబర్లు ఎంపీపీ సూరిబాబు విద్యార్థులకు పాఠాలు చెప్పడం చూసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీ సత్యవతి దంపతులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దనున్న వివేకానంద నగర్ లో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి ఎస్ సత్యవతి తమ స్వగృహం వద్ద ఏర్పాటుచేసిన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ డాక్టర్ సత్యవతి డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు ఉదయం వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్న సమరాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు, జడ్పిటిసి వైస్ చైర్మన్ బివి సత్యవతి స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మండలంలో పులపర్తి గ్రామంలో బుధవారం నాడు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసినట్లు వ్యవసాయ సహాయ సంచాలకులు రవి ప్రకాష్, మండల వ్యవసాయ అధికారి మోహన రావు ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎ ఓ మోహన్ రావు మాట్లాడుతూ గ్రామంలో ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదుపై తక్షణమే తనిఖీ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్న షాప్ ల లైసెన్సులు 2 నెలలు పాటు సస్పెండ్ చేయడంతో పాటుగా వారిని 2 రోజులలో వివరణ ఇవ్వాలని కోరామన్నారు.అదే విధంగా లైన్ కొత్తూరు గ్రామంలో గల రైతు భరోసా కేంద్రంలో యూరియా అందుబాటులో ఉందని,నేడు పులపర్తి, కృష్ణాపురం,తెరువుపల్లి, పురుషోత్తపురం, షేక్ ఆలీపాలేం ఆర్బికే లలో యూరియా అందుబాటులో ఉంటుందని రైతులు బయట ఎక్కువ ధరలకు కొనుగోలు చేయవద్దని అధికారులు తెలియజేశారు.

# విజయవంతంగా 175 వ రోజు అమృత హార్ పంపిణీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో విజయవంతంగా 175 రోజులు పేషెంట్ల సహాయకులకు, శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారు 10రూపాయలకే దాతల సహకారంతో నాణ్యమైన భోజనాన్ని పంపిణీ చేస్తున్నారు. ఈరోజు 175 రోజు సందర్భంగా, ఈరోజు అన్నం, కూర, చారు లతోపాటు పండ్లను కూడా పంపిణీ చేశారు. ఈ భోజనాల పంపిణీ కార్యక్రమంలో Y.S.R.C.P యువజన నాయకులు ద్రోణం రాజు. శ్రీ వాత్సవ, Ex. కార్పొరేటర్ ఉమామహేశ్వరరావు, ద్రోణం రాజు అభిమానులు, సంస్థ అధ్యక్షులు అప్పారావు , సంస్థ సభ్యులు బండారు గజపతి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వాత్సవ గారు మాట్లాడుతూ, గోషా ఆస్పత్రిలో దూర ప్రాంతాల నుండి వచ్చిన పేషెంట్లకు నాణ్యమైన , రుచికరమైన, శుభ్రమైన భోజనాలను అందించడం , చాలా అభినందనీయమని, గోషా హాస్పిటల్ భోజనాలకు తమ వంతు సహాయ సహకారం కూడా అందిస్తామని ఆయన తెలియజేశారు. భోజనాలు పంపిణీ కార్యక్రమానికి పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, తమ సహాయ సహకారాలు అందించవలసిందిగా ఆయన కోరారు.

# పెదబయలులో స్పందనకు విశేష స్పందన



**పాడేరు/పెదబయలు, (విశాఖ సమాచారమ్):** బుధవారం పెదబయలు మండల కేంద్రంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు తమ సమస్యలను విన్నపాల రూపంలో తగు పరిష్కారం కోసం కలెక్టర్ కు సమర్పించారు. రికార్డు స్థాయిలో 207 విన్నపాలు సమర్పించటం విశేషం. కలెక్టర్ ఆదేశాల మేరకు సంయుక్త కలెక్టర్ తో సహా జిల్లా అధికారులందరూ మండల స్థాయి స్పందనకు హాజరు కావటంతో ప్రజలు పెద్ద ఎత్తున సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. అందులో అధిక శాతం రెవిన్యూ, పంచాయతి రాజ్, రహదారులు, గృహ మంజూరు కోసం దరఖాస్తులు వచ్చాయి.

ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు మరింత చేరువగా మెరుగైన సేవలు అందించటానికి, వారి సమస్యలు అత్యంత దగ్గరగా పరిశీలించటానికి మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన వేదికగా ఉంటుందని చెప్పారు. సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం వచ్చినందున సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే నమ్మకంతో ప్రజలు విజ్ఞాపనలు సమర్పించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని, ప్రతి సమస్యపై ఒక విచారణ అధికారిని నియమించి సకాలంలో పరిష్కారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

**పెదబయలు స్పందనలో అందిన కొన్ని ముఖ్య సమస్యలు :**

1. గొమ్మంగి పంచాయతి కోరుగొండ గ్రామానికి చెందిన గడతూరి దమయంతి తన కుమారునికి ఉద్యోగము ఉన్నందున వృద్దాప్య పెన్షన్ ఆగిపోయిందని, కాని తన కుమారుడు ఆమెతో కలిసి ఉండడం లేదని, హౌస్ హెూల్డ్ మాపింగ్ లో కూడా తన పేరు తొలగించినందున తనకు మళ్ళీ వృద్దాప్య పెన్షన్ మంజూరు చేయవలసినదిగా కోరుతూ అర్జీ సమర్పించారు.

2. రాగోలుపేట గ్రామమునకు చెందిన జి. పార్వతమ్మ తను 2015 నుండి 2021 వరకు వెలుగు కార్యాలయములో పనిచేశానని, తను గర్భవతిగా ఉన్న సమయంలో ఎటువంటి నోటీసు లేకుండా విధుల నుండి తొలగించారని, తనకు మరల యదావిధిగా ఉద్యోగం కల్పించాలని అర్జీ సమర్పించారు.

3. సీకరి గ్రామస్తులు తమ గ్రామంలో చెక్ డాం నిర్మాణం కోరుతూ విజ్ఞప్తి చేశారు.

4. వై. పేరుపల్లి గ్రామం నుండి ఉక్కుర్భ గ్రామం వరకు 10 కిమీ మధ్యలో 4 గ్రామాల ప్రజలు వినియోగిస్తున్న రోడ్డు వర్షానికి కొట్టుకుపోయినందున తారు రోడ్డు నిర్మాణం కోరుతూ ఆయా గ్రామాల ప్రజలు దరఖాస్తు చేసారు.

5. పాడేరు నుండి కుమడ వరకు నడుస్తున్న బస్సును జామగూడ వరకు పెంచాలని ఆ గ్రామా ప్రజలు కోరారు.

6. పెదబయలు లో ఉన్న బస్ స్టేషన్ ను వినియోగంలోకి తీసుకు రావాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేసారు.

7. సీతగుంట పంచాయతి లకాయిపుట్టు, చెందిన కిముడు సత్తిబాబు, కొండా రాజారావు తమకు చేపలవేటకుబోటు ఇప్పించవలసినదిగా అర్జీ సమర్పించినారు.

8. బొంగరం పంచాయతి బిట్రకాయపుట్టు, కొండమామిడి, రాల్లగొంది, పోతులగరువు గ్రామస్తులు తమ గ్రామంలో జ్వరాలు ఎక్కువగా వస్తున్నందున గర్భిణీలకు కనీస వైద్యం సదుపాయం కొరకు కమ్యునిటీ హెల్త్ వర్కర్ ను నియమించవలసినదిగా విజ్ఞప్తి చేసారు.

ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ జే. శివశ్రీనివాసు, జిల్లా స్థాయి అధికారులు, పెదబయలు మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మద్దతుగా దద్దరిల్లిన నారీగళం




**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** న్యాయాన్ని చెరసాలలో బంధించి అన్యాయం రాజ్యమేలుతుంటే న్యాయం కోసం ప్రతీ మహిళ మరో సత్యభామగా మారి బయటకు రావాలని గణపతినీడి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ రోజు ఏర్పాటు చేసిన న్యాయంకోసం నారీగళం కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి, సంక్షేమానికి కృషిచేసిన చంద్రబాబుకు మద్దతుగా మహిళలు ఎలుగెత్తి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించాలని అన్నారు. మాజీ మునిసిపల్ ఛైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే నీతి, నిజాయితీ లకు ప్రతీక అని మహిళలకు అన్ని రంగాల్లోనూ స్థానం కల్పించిన ఘనత టీడీపీదేనని అన్నారు. ఐటిడిపి విజయనగరం పార్లమెంటరీ విభాగం అధ్యక్షురాలు విమలారాణి, 49వ డివిజన్ కార్పొరేటర్ కర్రోతు రాధామణి, రాష్ట్ర మహిళా కమిటీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రెడ్డిపల్లి ఉషారాణిలు మాట్లాడుతూ పొదుపు సంఘాల ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుదేనని, చంద్రబాబును విడుదల చేసినంతవరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తెలుగు మహిళా విభాగం రాష్ట్ర మహిళా కార్యదర్శి పత్తిగిల్లి సూర్యకుమారి, జనసేన ఉత్తరాంధ్ర మహిళా కో ఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీరాజ్యం, నెల్లిమర్ల నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు చిల్లపద్మ, విజయనగరం తెలుగుదేశం పార్టీ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు కొర్నాన రాజ్యలక్ష్మి, రాష్ట్ర క్రిష్టియన్ సెల్ కార్యదర్శి సుహాసిని మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళా విభాగం చీపురుపల్లి అధ్యక్షురాలు ఆరతి సాహు, టిడిపి మాజీ కౌన్సిలర్ కిలాన పార్వతి, ఇందుకూరు లక్ష్మి, జనసేన నాయకురాలు మాతా గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన శ్రీవారి పవిత్రోత్సవాలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో దేముని గుమ్మంలో వేంచేసిన అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో అత్యంత ఘనంగా జరుగుతున్న పవిత్రోత్సవములు బుధవారం ముగిసాయి. బుధవారం సుప్రభాత సేవ, నిత్య హెూమం, చూర్ణోత్సవం, అష్టదిక్పాలక బలిహరణ వసంతోత్సవం ఉత్సవమూర్తులకు అభిషేకం ఘనంగా నిర్వహించారు.చక్రస్నానం, పూర్ణాహుతిహెూమం, ధ్రువ మూర్తికి (1001)ఏకోత్ర సహస్ర కళాశాలతో 108 అష్టోత్తర కలసలతో స్వామి వారికి అభిషేకం, దేవాలయ శిఖర అభిషేకము భక్తుల మధ్య కోలాహలంగా సాగింది. సాయంత్రం ధ్వజ అవరోహణ, లక్ష తులసి, లక్ష కుంకుమార్చన, ఉత్సవాంత కళ్యాణముతో పవిత్ర ఉత్సవాలు ఘనంగా పరిసమాప్తం అయ్యాయి. ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సతీమణి హిమగిరి శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆమెతో ఆలయ కమిటీ ఘనంగా స్వాగతం పలికింది. ఆలయ ఛైర్మన్ సకల రాజ్యలక్ష్మి గోవింద హిమ గౌరిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో. ఆలయ ఛైర్మన్ సకలా రాజ్యలక్ష్మి గోవిందరావు, ఆలయ ఈవో కీర్తి ఆదినారాయణ, ఆలయ ఛైర్మన్లు అల్ల నాగేశ్వరరావు కేఎం నాయుడు, ధర్మకర్తలు శ్రీధరాల కోమలి, సుంకర వెంకటేశ్వరరావు, ఉమ్మిని పైడిరాజు, రాజాన లక్ష్మి, సూరిశెట్టి చిన సన్యాసిరావు, బెల్లాన అనురాధ, ఆలయ ప్రధాన అర్చకులు పులఖండం గిరిబాబు, పులఖండం విజయ్ బాబు, ప్రసాద్ బాబు, రాజేష్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# హెచ్.ఐ.వి/ఎయిడ్స్ - యువజన ఉత్సవం -జిల్లా స్థాయి క్విజ్ పోటీలు



**విజయనగరం:** విజయనగరం జిల్లా,భారత ప్రభుత్వము - జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమము యువతలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించేందుకు యువజన ఉత్సవ కార్యక్రమములను నిర్వహిస్తూన్న ది దానిలో బాగంగా 8 మరియు 9 వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు జిల్లా స్థాయిలో క్విజ్ పోటీలను 27.09.2023 ఉదయం 10 గంటలకు స్థానిక పి.ఎస్.ఆర్. పాఠశాల ప్రాంగణములో నిర్వహించడము జరిగినది.

ఈ జిల్లా స్థాయి క్విజ్ పోటీలకు మండలమునకు ఒక టీం చెప్పున మండలానికి 3 విద్యార్థులు చొప్పున 26 మండలాల టీములు పాల్గొన్నారు. ఈ పోటీలను పి.బాలాజీ, జిల్లా ప్రోగ్రాం అధికారి, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ మరియు జిల్లా విద్యా శాఖ సిబ్బందితో కలసి నిర్వహించారు. ఈ జిల్లా స్థాయిలో క్విజ్ పోటీలలో ప్రధమ స్థానంలో ప్రభుత్వ మహిళా ఉన్నత పాఠశాల, విజయనగరం టీమ్ , రూ. 5000/- ద్వితీయ స్థానంలో ఎ.పి.ఎం.ఎస్., మదనాపురం, గంట్యాడ మండలము టిమ్ రూ. 4000/- తృతీయ స్థానం లో జెడ్.పి. ఉన్నత పాఠశాల కుమరాం, జామి మండలము టిమ్ వారు రూ. 3000/- గెలుచుకోవడం జరిగినది వీరితో పాటు మరో జెడ్.పి. ఉన్నత పాఠశాల వల్లాపురం, గుర్ల మండలము టీమ్ 2000 రూపాయల నగదు బహుమతి గెలుచుకున్నారు. జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి పి.బాలాజీ, జిల్లా ప్రోగ్రాం అధికారి, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ మరియు టి.రాజేష్, జిల్లా ఎకడమిక్ కొఆర్డినెటర్, శ్రీ పి. సన్యాసి రాజు, కరస్పాండెంట్, పి.ఎస్.ఆర్. స్కూల్ మరియు శ్రీమతి ఎం. పద్మ, ప్రెసిడెంట్ వి.ఎం.పి. ప్లస్ వారి చేతులు మీదుగా ప్రశంస పత్రాలను అందించడము జరిగినది. ఈ జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో గెలుపొందిన మొదటి మూడు బృందాలను జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతుందని తెలియజేశారు.

# ఎమ్మెస్సి, ఎంకామ్ విద్యార్థులకు మాత్రమే అవకాశం



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలు ,పీజీ కళాశాలల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ )చదవాలనుకునే విద్యార్థుల కోసం ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి మరొక అవకాశాన్ని కల్పించిందని శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. చంద్రశేఖర్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ పీజీ సెట్ 2023 రాసి ఇంకా ఏ విశ్వవిద్యాలయాల్లో గాని, పీజీ సెంటర్లలో కానీ చేరని విద్యార్థులు ఈ నెల 29 వరకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకునే అవకాశాన్ని కల్పించారన్నారు. దాని ప్రకారం యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెస్సి, ఆర్గానిక్ కెమిస్ట్రీ,ఎమ్ కామ్ కామర్స్ కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్లలో చేరేందుకు విద్యార్థులకు అవకాశం ఉందన్నారు. ఎమ్మెస్సి కెమిస్ట్రీ విద్యార్థులకు రూ. 42600 ఎమ్ కామ్ విద్యార్థులకు రూ. 19600 ఫీజు రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం కల్పిస్తుంది కనుక ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశం యలమంచిలి ప్రభుత్వ కళాశాలలో చేరిన విద్యార్థులకు మాత్రమే ఉంటుందని మిగిలిన ప్రైవేట్ కళాశాలలకు ఈ రీ-ఎంబర్స్మెంట్ అవకాశం ఉండదని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు ఈనెల 29 లోగా వెబ్ ఆప్షన్స్ ఇవ్వాలని, 30వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుందని సీట్లు పొందిన విద్యార్థులు వచ్చే నెల 3వ తేదీ నుంచి 7వ తేదీలోగా కళాశాలలో చేరవలసి ఉంటుందని డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# నవ యుగ కవి చక్రవర్తి గుఱ్ఱం జాషువా జయంతి. (సెప్టెంబరు 28)



ఆధునిక కవుల్లో అనితర సాధ్యమైన స్థానం జాషువా ది. విశ్వమానవుడను నేను అని చెప్పుకున్న ఈ కవి 1896 సెప్టెంబర్ 28 న వినుకొండ గుంటూరు జిల్లా లోని మిస్సమ్మ తోటలో జన్మించారు. తండ్రి వీరయ్య తల్లి లింగ మాంబ. జాషువా కి ఇశ్రాయెల్ అనే సోదరుడు ఉన్నాడు. బాల్యం అంతా దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించిన జాషువా చిన్నతనం నుండి కవిత్వం పై ఆసక్తితో పలువురు కవులు, రచయితలు, పండితులతో పరిచయం పెంచుకున్నారు. జూపూడి హనుమచ్ఛాస్త్రి, అవధాని కొప్పరపు సుబ్బారావు వంటి వారి మన్నలను పొందారు. 1910 లో మేరీ తో ఈయనకు బాల్య వివాహం జరిగింది. రాజమండ్రీ వెళ్లిన జాషువా కు, కందుకూరి చిలకమర్తి గార్ల పరిచయం ఏర్పడింది. తన జీవితాన్ని సాహిత్యానికే అంకితం చేసిన కవి జాషువా, పౌరాణిక సాహిత్యం, అనాథ స్వప్న కథ, ముంతాజ్ మహల్, ఫిరదౌసి, శిశువు, సాలీడు వంటి ఎన్నో రచనలు చేశారు. అభ్యుదయ భావజాలంతో గబ్బిలము, కాంది శీకుడు, నేతాజీ, బాపూజీ, స్వయంవరం అనే కావ్యాలు అసంఖ్యాకంగా ఎన్నో ఖండ కావ్యాలు, క్రొత్త లోకం, ముసాఫరులు, క్రీస్తు చరిత్ర ఇతర ఖండికలు రాశారు. క్రీస్తు చరిత్ర కావ్యానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. తన సాహిత్య తపస్సును అణగారిన వారి శ్రేయస్సుకే అంకితం చేసిన జాషువా రచనలలో అభ్యుదయ భావాలు మెండుగా కనిపించేవి గజారోహణం, పౌర సన్మానాలు, గండ పెండేరాలు, పద్మ భూషణ పురస్కారం అనేక బిరుదులు, ప్రశంసలు పొందిన మహాకవి జాషువా. అభ్యుదయ భావజాలానికి సామాజిక ఆచరణ కి ఉన్న అనుబంధం అవగాహన పరిధిలోనికి వచ్చేసరికి జాషువా దృక్పథంలో విప్లవాత్మకమైన మార్పు ఆయన రచనల్లో కనిపిస్తుంది.

స్వర్గ నరకాలు రెండు నీ జగతి యందు నరుడు సృష్టించగలడని నమ్మగలను మనిషిని మనిషిగా చూడలేని సమాజ నీతి నియమాలు మీద తన సమాజ స్థాపన కోసం తన సాహిత్యాన్ని సాధన చేసుకున్న జాషువా.

రాజు మరనించెనొక తార గగనమెక్కే కవియు మరణించే నొక తార గగనమెక్కే రాజు జీవించే రాతి విగ్రహములందు. సుకవి జీవించే ప్రజల నాలుకల యందు. ఆయన కీర్తి శాశ్వతం అనడానికి ఈ పద్యం ఒకటి ఉదాహరణ గా చాలు. గుఱ్ఱం జాషువా ఏ వర్గం వారికో, ఏ జాతి వారికో చెందిన వాటిని కానని తాను విశ్వ నరుడనని గర్వంగా చెప్పారు. ప్రగతి శీల భావజాలంతో ముఢా చరాలపై తన కవిత్వాన్ని ఎక్కుపెట్టాడు. అలుపెరుగని పోరాటం చేసిన ఈ సుకవి 1971 జూలై 24 న గుంటూరులో కన్నుమూశారు.

డా జొన్న కూటి ప్రమోద్ కుమార్
9490833108

## 2024 సంవత్సర వివాహ శుభముహూర్తములు తేదీలు

| | | |
|---|---|---|
| జనవరి | : | పుష్యమాసం శుభముహూర్తములు లేవు |
| ఫిబ్రవరి | : | 4,14, 19, 24, 26, 27, 28, 29 |
| మార్చి | : | 1, 2, 3, 4, 5, 6, 7, 10, 11, 12 |
| ఏప్రిల్ | : | 18, 19,20, 22, 24, 26, 29, 30 |
| మే | : | శుభముహూర్తములు లేవు. |
| జూన్ | : | శుభముహూర్తములు లేవు. |
| జూలై | : | శుభముహూర్తములు లేవు. |
| ఆగష్టు | : | శుభముహూర్తములు లేవు. |
| సెప్టెంబర్ | : | శుభముహూర్తములు లేవు. |
| అక్టోబర్ | : | శుభముహూర్తములు లేవు. |
| నవంబర్ | : | 12,13, 16, 17, 18, 22, 23, 25, 26, 27, 28, 30 |
| డిశంబర్ | : | 4, 5, 9, 10, 14, 15 |

2024 సంవత్సరములో
7 నెలలు
శుభముహూర్తములు లేవు

| | | | |
|---|---|---|---|
| 15-01-2024 | సంక్రాంతి | 21-07-2024 | గురుపౌర్ణమి |
| 08-03-2024 | మహాశివరాత్రి | 07-9-2024 | వినాయకచవితి |
| 09-04-2024 | ఉగాది | 12-10-2024 | విజయదశమి |
| 17-04-2024 | శ్రీరామనవమి | 01-11-2024 | దీపావళి |

# ఎస్ వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎస్ వాకర్స్ క్లబ్, శివాజీ పార్క్ నూతన అధ్యకుడుగా ద్వారంపూడి శ్రీనివాస రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోబడి బుధవారం ఉదయం ప్రమాణస్వీకారం చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డా. ఎస్.పి. రవీంద్ర విచ్చేసి వాకర్స్ క్లబ్స్ యొక్క ఆవశ్యకతను తద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పూర్వపు అధ్యక్షుడు వాకర్ రామాప్రగడ శ్రీరామ చంద్రమూర్తి ఇంతవరకు చేసిన సేవలను అందరూ కొనియాడారు. నూతన అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. శక్తివంచన లేకుండా పలు సేవా కార్యక్రమాలు చేస్తానని ప్రకటించారు. శివాజీ పార్క్ మహిళా వాకర్స్ క్లబ్‌ను కూడా గవర్నర్ ప్రకటించగా తొలి అధ్యక్షురాలుగా డా.బి.రజనిని నండూరి రామకృష్ణ, ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా వాకర్ కమల్ బైద్ విచ్చేసి వాకర్స్ ఇంటర్నేషనల్ నిధుల పటిష్టత మరియు దాని సక్రమ వినియోగం గురించి కొన్ని సూచనలు చేసారు.

కార్యక్రమానికి డా. నండూరి రామకృష్ణ అధ్యక్షత వహించగా, ప్రస్తుత డిస్ట్రిక్ట్ గవర్నర్ యు. శుభ, కార్యదర్శి కుప్పిలి ద్వారకానాధ్, స్నేహా వాకర్స్ అండ్ కామెడీ క్లబ్ అధ్యక్షులు గ్రంధి వాసుదేవ మూర్తి, యోగా అభ్యాసకులు, వాకర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రావి అజయ్ ప్రసాద్ మరియు జి. రవి వర్మ వందన సమర్పణ చేశారు.

# సర్వశివ మూవీ బ్యానర్ పై ద ఇన్సిడెంట్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సర్వశివ మూవీ బ్యానర్ పై, గీతా ప్రసాద్ డిఓపి. మరియు దర్శకత్వం వహించిన. ద ఇన్సిడెంట్..( సంఘటన) చిత్రం ప్రెస్ మీట్ స్థానిక ఆదర్శనగర్ లో జరిగింది. ఢిల్లీ నుండి విచ్చేసిన ఆశా యాదవ్ ప్రధాన ప్రధాన పాత్రలో పాడెం జగన్ పోలీస్ ఆఫీసర్ గా ఒక స్పెషల్ క్యారెక్టర్ లో నటించిన ఈ చిత్రంలో షరీఫ్ సునీత రమ్య విశ్వేశ్ ఏయూ ప్రసాద్ మాస్టర్ పూర్నేష్ బత్తుల కృష్ణంరాజు రవి నాగ్ బాబుదేవ్ ప్రియా స్వప్న సంధ్య కుమారి ముఖ్య పాత్రధారులుగా నిర్మిస్తున్న ఈ చిత్రం 80 శాతం షూటింగ్ పూర్తి చేసుకోవడం జరిగిందని దర్శకుడు గీతా ప్రసాద్ తెలియజేశారు విశాఖకు షూటింగ్ కి రావడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని విశాఖ ప్రజలు ఎంతో మంచివారిని తాను ఇదివరకు. ఎన్నో హిందీ సినిమాలు మరియు పంజాబీ సినిమాలు రాజస్థానీ సినిమాలు... చేశానని 2004లో అందగత్తెలు కాంటెస్టో ఫేస్ ఆఫ్ ది రాజస్థాన్ గా ఎంపిక అయ్యానని ఆనందాన్ని వ్యక్తపరిచారు తెలుగులో రెండు సినిమాలు చేసిన ఈ చిత్రమే మొదట రిలీజ్ అవుతుందని. ఆశా యాదవ్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు త్వరలో మరిన్ని తెలుగు చిత్రాల్లో నటించాలని ఆశ తన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సినిమాలో క్యారెక్టర్ చేస్తున్న బాబు దేవ్, మాట్లాడుతూ, జిపి స్టూడియో అంటే రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశం యావన్మంది గుర్తించిన రీ రికార్డింగ్ అండ్ డిపి స్టూడియో అని దానికి అధినేత అయిన డైరెక్టర్ ప్రొడ్యూసర్ కెమెరామెన్ ఎడిటింగ్ డిఓపి కలర్ మిక్సింగ్ లొకేషన్స్ సింగర్ మరియు ఆర్టిస్ట్,అయిన ప్రముఖ దర్శికులు గీతా ప్రసాద్ సారథ్యంలో ఈ చిత్రం నిర్మింపబడడం మహా ఆనందదాయక మని ఆయన పర్యవేక్షణలో పనిచేయడం ప్రతి కళాకారుడికి ఆనందదాయకమని. ఒక మహా మహోన్నతమైన కదా కథనంతో సమాజ శ్రేయస్సు కోరే చక్కటి మెసేజ్ తో నిర్మింపబడుతున్న ఈ చిత్రంలో నాకు అవకాశం కల్పించిన .. దర్శక నిర్మాతలకు.. కృతజ్ఞతలు తెలియజేశారు బాబుదేవ్. సీనియర్ హీరో రవి నాగు మాట్లాడుతూ గీతా ప్రసాద్ కి నాకు అనుబంధం మాటల్లో చెప్పలేనిదని ఈ చిత్రంలో తనకి క్రియేటివ్ క్యారెక్టర్ క్రియేట్ చేసినందుకు ధన్యవాదాలు సభాముఖంగా తెలిపారు ఈ చిత్రానికి పి ఆర్ ఓ మరియు కోడైరెక్టర్గా ఆర్కే సింగ్ పని చేయగా మాటలు బత్తుల కృష్ణంరాజు అసిస్టెంట్ డైరెక్టర్ షరీఫ్ బాధ్యతలు చేపట్టారు ఈ చిత్రానికి నిర్మాతగా పాడెం జగన్ వ్యవహరించగా స్క్రీన్ ప్లే డిఓపి ఎడిటింగ్ సంగీతం దర్శకత్వం గీతాప్రసాద్ చేపడుతున్నారు ఈ చిత్రాన్ని నవంబర్ నెలాఖరు లేదా డిసెంబర్ మొదటి వారంలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని చిత్ర యూనిట్ తెలియజేశారు.

# జోస్ ఎవెన్యూలో వినాయక చవితి





**కొమ్మాది, (విశాఖ సమాచారమ్):** కొమ్మాదిలోని గాయత్రి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో జోస్ ఎవెన్యూ హాస్టల్ విద్యా ర్థులచే వినాయక చవితి కార్యక్రమం ఘనంగా జరిగింది. బుధవారం నాడు పూజల అనంతరం అనుపు కార్యక్రమం నిర్వహించి సుమారు 5వేల మందికి అన్నదానం జరిపారు.

ఈసందర్భంగా కన్సెర్న్ ఛారిటబుల్ ట్రస్ట్అధినేత డాక్టర్ పి.కె. జోస్ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన యునైటెడ్ గాయత్రి యూత్ విద్యార్థులను అభినందించారు.

గాయత్రి కళాశాల యాజమాన్యం తమకు పూర్తి మద్దతు ఇచ్చి ఎంతో సహకారం అందించిందని కళాశాల తరపున ప్రతినిధులు అచ్యుతరామ్, వీర భద్రరావు,కృష్ణ,సుబ్బారావులకు ఆయనకృతజ్ఞతలుతెలిపారు. ద్వారకా మాయి హాస్టల్ ప్రొప్రైటర్ రాధాకృష్ణ మరియు వారి బృందం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# వారణాసికి రైలు వేసినందుకు జీవీఎల్‌కు విరాట్ హిందూ సంఘ్ సత్కారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు నగరంలోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో విరాట్ హిందూ సంఘ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర మిశ్రా, ప్రధాన కార్యదర్శి కపిల్ అగర్వాల్, సభ్యుడు రాజ్‌కుమార్ బన్సాల్, సభ్యుడు అశోక్ అగర్వాల్, సభ్యుడు కెవి శర్మ, భోజ్‌పురి సొసైటీ సీనియర్ వ్యాపారవేత్తలు. రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావుని పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. కొంత మంది ఎంపీ జీవీఎల్ నరసింహారావు అవిశ్రాంత కృషి వల్ల విశాఖపట్నం వారణాసి మధ్య రోజూ రైలు నడపడానికి రైల్వే బోర్డు అనుమతి లభించి దసరా లోపు రైలు ప్రారంభోత్సవం పూర్తవుతుందని చెప్పిన సంగతి తెలిసిందే. విరాట్ హిందూ సంఘ్ ఛారిటబుల్ ట్రస్ట్ గౌరవాధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్ వర్మ అనుమతితో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

# ఏయూ లో నవయుగకవిచక్రవర్తి గుర్రం జాషువా జయంతి వేడుకలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వకళాపరిషత్, తెలుగు విభాగం ఆధ్వర్యంలో నవయుగ చక్రవర్తి, పద్మభూషణ్ గుర్రం జాషువా 128 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ముందుగా గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సమావేశానికి తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఇగ్నో ప్రాంతీయ కేంద్రం (విశాఖపట్నం) డైరెక్టర్ డా జి ధర్మారావు హాజరయ్యారు. వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి కవికి, రచయితకి ఒక ప్రాసంగికత ఉంటుందని దానిని ఒడిసిపట్టి ఆధునిక సమాజానికి అన్వయించగలిగితే ఆ కవి రచనలు సర్వకాలాలలో సార్వజనీనమై ప్రజల హృదయాలలో నిలిచి ఉంటాయన్నారు. జాషువా రచనల్లో అటువంటి ప్రాసంగికత అడుగడుగున కన్పిస్తుందన్నారు. జాషువా జీవితం అవమానాలు పేదరికంతో గడిచిందని అయితే జాషువా వాటి గురించి బాధపడుతూ కూర్చోకుండా సోపానాలుగా మలుచుకుంటూ సాహిత్యసౌధాన్ని నిర్మించుకున్న సరస్వతీ పుత్రుడన్నారు.నను వరించిన శారద లేచిపోవునే అనటంలోనే అతని ఆత్మాభిమానం అర్థమవుతుందన్నారు. సాహిత్యంలో జాషువాది విలక్షణమైన స్వరమని తెలుగు సాహిత్యం ఒక వైపు సంప్రదాయ కవిత్వంతో, మరొక వైపు భావకవిత్వంతో, ఇంకొక వైపు అభ్యుదయ కవిత్వం తో ప్రయాణిస్తుంటే జాషువా వాటి వైపు ప్రయాణం చేయక తనదైన విలక్షణ శైలితో పద్యాన్ని ఆలంభన చేసుకొని వస్తువులో, భాషలో, ప్రక్రియలో నూతనత్వాన్ని వెల్లడిస్తూ సమాజ మార్పుకోసం ప్రయత్నించిన వ్యక్తని,సనాతన సంప్రదాయ భావ జాలంలో లోసుగుల్ని తూర్పార పడుతూ ప్రతి వ్యక్తిలో మానవత్వాన్ని చూడటమే దైవత్వమని మనిషిలోని సంకుచిత భావనలు వదిలి విశాల హృదయంతో ప్రక్కవారిని అక్కున చేర్చుకోవలసిన ఆవశ్యకతను వివరిస్తూ రచనలు చేసారన్నారు. సాహిత్యంలో ఎవరి మార్గాన్ని అనుసరించక అందరికీ తానే మార్గదర్శకుడయ్యి విశ్వనరుడుగా కీర్తింపబడ్డారన్నారు. జాషువాని కొంతమంది దళిత కవిగా చిత్రించే ప్రయత్నం చేస్తున్నారని అది చాలా పొరపాటని ఆయన రచనలు పరిశీలిస్తే కవి హృదయం అవిష్కృతమౌతుందన్నారు. గుణం లేని వాడు కులం గురించి,మానవత్వం లేని వాడు మతం గురించి మాట్లాడతారని వాటిని వదిలివేయాలని జాషువా ఉద్బోధించారన్నారు. హిందూ, క్రైస్తవ, మహమ్మదీయ మతాలు ఎమైతేనేమి అన్ని మతాలు మనిషి జీవితాన్ని




సభలో ప్రసంగిస్తున్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రం (విశాఖపట్నం) డైరెక్టర్ డా జి ధర్మారావు

సంస్కరించేందుకు తోడ్పడాలే గాని మనిషిమీద తోటి మనిషి పెత్తనం చేసేందుకు కాదనేది జాషువా సిద్ధాంతమని ఆ విషయాన్నే జాషువా ప్రతి రచనలో స్పష్టంగా కుండబద్దలు కొట్టినట్లు తెలియజేసారన్నారు.జాషువా రచనల్లో ఎన్నో సామాజిక కోణాలు దాగున్నాయని మానవతా వాదిగా, హేతువాదిగా, అభ్యుదయవాదిగా , సమాజవాదిగా సమాజంకోసం పరితపించిన వ్యక్తిగా కన్పిస్తాడన్నారు. అవమానం, పేదరికం వంటి ప్రవాహాలకు ఎదురీది తాను అనుకున్న లక్ష్యం చేరిన కవివరేణ్యుడు జాషువా అని కొనియాడారు.

ప్రధాన వక్తగా విచ్చేసిన డా బుల్లయ్య కళాశాల విశ్రాంతాచార్యులు డా మరడాన సుబ్బారావు మాట్లాడుతూ జాషువా కవిత్వంలో శబ్దమాధుర్యం, తెలుగు పదాల పోహళింపు,లలితమైన అలంకారికశైలి, వ్యంగ్య వైభవం,ప్రకృతి కళారాధన,తెలుగు భాషా మాధుర్యం వంటి ఎన్నో అంశాలు నిబిడీకృతమై పఠతుల హృదయాహ్లాదాన్ని కలిగిస్తాయన్నారు.

ఆత్మీయ అతిథిగా విచ్చేసిన సీనియర్ ఆచార్యులు వెలమల సిమ్మన్న మాట్లాడుతూ కవి హృదయాన్ని చీల్చుకొని ప్రవహించే భావధార ఖండకావ్యమని ఆ ఖండకావ్య ప్రక్రియలో అసమాన పాండిత్యాన్ని వెల్లడించిన జాషువా మనిషిలోని దేవుడ్ని ఎవరు దర్శించగలరో వారే మానవతావాదని పేర్కొన్నారని ఆయన కవిత్వంలో విశ్వమానవ సౌభ్రాతత్వం, సమాజ సౌఖ్యం,స్త్రీ జనోద్ధరణ వంటి అంశాలు ప్రతిఫలిస్తాయన్నారు. అనంతరం అతిథులను ఆచార్యులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో తెలుగు ఆచార్యులు డా అన్నంశెట్టి ఈశ్వరమ్మ ,డా బూసి వెంకటస్వామి,డా కట్టెపోగు రత్నశేఖర్ ,డా పెండ్యాల లావణ్య ,డా ఆతుకూరి వెంకటేశ్వర్లు (యోగి), డా దామెర వెంకట సూర్యారావు,డా యం ప్రసాద్ బాబు ,మరడాన బలరామ్ ,అడపా రామకృష్ణ,ఉండవల్లి సుజాతమూర్తి,ఇళ్ళ మురళీధరరావు,యం స్వామి ,పరిశోధక విద్యార్థులు,స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .



VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676